జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 7 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 303 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:08 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృథా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## టిక్కెట్ ధరలు పెంచుకునే అవకాశం ఇవ్వండి

**హైకోర్టును ఆశ్రయించిన చిత్ర నిర్మాతలు**

హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): సంక్రాంతి కానుకగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి పలు తెలుగు చిత్రాలు. ముఖ్యంగా అగ్ర కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి 'మన

మిగతా1 2లో..

## వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

**కోట తెలంగాణ వారసత్వ సంపద**

**సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ**

న్యూఢిల్లీ,జనవరి6(ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం

మిగతా 2లో..

# 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

**అందుకు అనుగుణంగా**

## పెట్టుబడులకు ప్రోత్సాహం

- కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్
- మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన
- నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు సులువుగా ఉండే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ రైజింగ్ సదస్సులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈనెల 19న మరోసారి వరల్డ్ ఎకనమిక్ సమిట్‌కు వెళుతున్నామని, భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. హ్యూసెంట్రియో, సిస్టా ఐటీ సంస్థల ద్వారా వెయ్యి చొప్పున ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జాబ్ క్యాలెండర్ విషయంలో సామాజిక అంశం పరిశీలిస్తున్నామని అన్నారు. ఉబెర్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని.. త్వరలో ఏర్పాటు చేస్తుందని, కాగ్నిజెంట్ సంస్థ ద్వారా 5 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. పోచారం ఇన్ఫోసిస్ సంస్థ విస్తరణ ద్వారా 17 వేల మంది ఉపాధి,

మిగతా 2లో..



## హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

- పరిశ్రమలను మూసేసేలా ప్రభుత్వ విధానాలు
- బిజెపి శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): హిల్ట్ పాలసీకి సంబంధించి సబ్ కమిటీ నిర్ణయాలను ఎందుకు బయట పెట్టలేదని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. జీవో 27 చాలా వివాదాస్పదంగా ఉందని అన్నారు. హిల్ట్ పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. జీవో లీక్ కావడంపై ప్రభుత్వంలో ఆందోళన ఉంది. టౌన్‌షిప్‌లు, అపార్ట్‌మెంట్‌లు

మిగతా 2లో..

## కాలుష్య నివారణకు ఈవీ పాలసీ అమలు

**ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు**

**ఈవీ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు**

**అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): ఈవీ వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవీ పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవీ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా

మిగతా 2లో..



# కేసీఆర్‌ను కాదు.. రాహుల్‌ను ఉరితీయాలి

**అది గౌరవ సభ కాదు... కౌరవ సభ**

**అసెంబ్లీ తీరుపై మండిపడ్డ కెటిఆర్**



జనగామ,జనవరి6(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ నడుస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ గౌరవ సభ కాదని.. కౌరవ సభ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభ బూతుల సభగా మారిందని మండిపడ్డారు. మంగళవారం నాడు జనగామలో పర్యటించిన కేటీఆర్.. రాహుల్ గాంధీ లీడర్ కాదని.. రీడర్ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను మరిచిన రాహుల్ గాంధీని ఉరితీయాలని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. 'కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని..

మిగతా 2లో..



## ఎపి ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది

- మా హయాంలోనే 90శాతం పనులు పూర్తి
- పదిశాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు వాడుకోవచ్చు
- కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందో ?
- రిజర్వాయర్లను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ నిరంజన్ రెడ్డి
- పాలమూరు మళ్లీ వలసల కేసేలా కుట్రలు

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాస్ గౌడ్**

మహబూబ్‌నగర్,జనవరి6(ప్రజాజ్యోతి): పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే

మిగతా 2లో..

## సోయా కొనుగోళ్లపై ఆందోళన

**మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్**

ఆదిలాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోళ్లు చేపట్టాలని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బంద్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడానికి మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జోగు రామన్న ఆధ్వర్యంలో

మిగతా 2లో..

## కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యం లేదు

- దానం, కడియం లాంటి వారే చేరారు
- నాకు మంత్రి పదవి ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకే నష్టం
- మీడియా సమావేశంలో మల్‌రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్, జనవరి6(ప్రజాజ్యోతి): ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నాయకుడు

మిగతా 12లో..

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ద

మిగతా 12లో..

## అవినీతి తిమింగలం..

**ఏసీబీ చిక్కిన నాగిరెడ్డిపేట తహశీల్దార్**

**రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**



నాగిరెడ్డిపేట్,జనవరి6(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ తహసీల్దార్ శ్రీనివాస్ రావుతో పాటు ప్రైవేట్ వ్యక్తి చిసారి అజయ్ మంగళవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో ఓ గ్రామానికి చెందిన శివారులోని తన తండ్రి పేరిట ఉన్న 1-30 గుంటల భూమిని తన పేరుపై మార్చుటకు తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా ఇందుకుగాను సంబంధిత అధికారులకు అనుకూలమైన నివేదికను అందజేయడానికి రూ. 50వేలు లంచం

మిగతా 12లో..

# సంపాదకీయం

## రాజకీయ అవినీతికి శిక్ష ఏదీ ?

రాజకీయ అవినీతికి శిక్షలు లేకుండా పోయాయి. విచారణలు ఏళ్లకు ఏళ్లు సాగుతుంటాయి. ఆధారాలు ఉండవు. ఉన్నా వాటిని మాయం చేస్తారు. భారతదేశంలో రాజకీయ అవినీతి కారణంగా రాజకీయ పార్టీలు ఆడిందే ఆటగా సాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే విభజన తరవాత ఉమ్మడి ఎపి నష్టపోయినంతగా గతంలో ఏ రాష్ట్రం కూడా నష్టపోలేదు. ఈ విభజన కేవలం కెసిఆర్ కుటుంబాన్ని, జగన్ కుటుంబాన్ని మాత్రమే కోటీశ్వరులను చేసింది. విభజనతో తెలంగాణ దగాపడ్డదన్నది ముమ్మాటికీ నిజం. ఉద్యమకారుల ముసుగులో నాటి పాలకులు వ్యూహాత్మకంగా ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఈ క్రమంలో అప్పులు చేసి రెండు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టారు. బంగారు తెలంగాణ, ధనిక తెలంగాణ అంటూ కెసిఆర్ తడిబట్టతో గొంతు కోశారు. వీరి నేరాలను రుజువు చేసేదెవరు? ఎందుకంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రెండేళ్లయినా కెసిఆర్ అవినీతిపై విచారణ జరగడం లేదు. ఏ కేసులోనూ అవినీతిని రుజువు చేసే చర్యలు చేపట్టలేదు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా జగన్ అవినీతి వ్యవహారాలపై మాట్లాడడం లేదు. విచారణలు జరగడం లేదు. జగన్‌ను తిట్టిపోయ డమే తప్ప చేసిదేమీ లేదు. దీనిని బట్టి రాజకీయ పార్టీలు అవగాహనతో ఉంటున్నాయన్న అనుమానం ప్రజల్లో ఉంది. అయితే తాజాగా కవిత తన సొంత కుటుంబం పైనా, బిఆర్ఎస్ వ్యవహారాల పైనా చేసిన ఆరోపణలు పరిశీలిస్తే.. గత పదేళ్లుగా ప్రజలు ఇవే అంశాలపై చర్చించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎంతగా నష్టపోయామో కుమిలిపోయారు. అందుకే కెసిఆర్‌ను ఓడించి సంబుర పడ్డారు. అయితే ఇప్పుడ చెబుతున్న విషయాలపై ఆనాడు కవిత వేటికీ స్పందించలేదు. లక్షల కోట్లకు కెసిఆర్ కుటుంబం, ఆయన అనుచరులు, ఆనాటి మంత్రులు, ఇలా అంతా పడగలెత్తారు. కానీఒక్కటంటే ఒక్కటి కూడా బయటకు రాలేదు. ఓ ఉద్యోగి వేయి రూపాయలు లంచం తీసుకుంటే పట్టుకుంటున్న పోలీసులు కూడా వారిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదు. దీనిపై కేంద్రం కూడా నాలుగు రాళ్లు వేసి ఊరుకుంటుందే తప్ప పట్టించుకోవడం లేదు. ఇలా ఏళ్లుగా అవినీతి కేసుల నుంచి రాజకీయ పార్టీల నేతలు సమర్థంగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసే ఇందుకు పెద్ద ఉదాహరణ. తాజాగా కెసిఆర్ తనయ కవిత ఇప్పుడు సంచలన ఆరోపణలు చేశారు. ఎంతగా అవినీతి జరిగిందో తెలియచేశారు. తండ్రి, బావ అన్నలతో పాటు ఆనాటి మంత్రులు ఎవరెవరు ఎంతగా మేశారో చెప్పారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు కూడా స్పందించి, చర్యలకు డిమాండ్ చేశారు. ఇప్పుడు నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. అవినీతి పట్ల ఆచన వైఖరి ఏంటన్నది తెలియాలి. తెలంగాణ వచ్చాక మంచి జరుగుతుందని ప్రజలకు ఆశ ఉండేదని, కానీ, వారి ఆశలన్నింటినీ పదేళ్ల కాలంలో అడియాసలు చేశారని కవిత స్వయంగా ప్రకటించారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేదు సరికదా.. తెలంగాణ కోసం పోరాడిన లక్షలాదిమంది ఉద్యమకారులకు గౌరవం కూడా దక్కలేదు. చివరికి, అమర వీరుల స్మారక స్తూపం, అంబేడ్కర్ విగ్రహం నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తరవాత ఆమె తరచూ అవినీతిపై ఆరోపణలు చేస్తూ వచ్చారు. తనది ఆత్మగౌరవ పోరాటమని, ఆస్తుల పంచాయితీ కాదని అంటోంది. అయితే ఆస్తుల పంచాయితీ అని ఇప్పుడు స్పష్టంగా తేలిపోయింది. ఎందుకంటే లక్షల కోట్ల అవినీతి సొమ్మును దాచుకుని తనకు వాటా ఇవ్వలేన్న బాధతోనే ఆమె బయటకు వచ్చారు. లేదా ఆస్తి అడిగతే గెంటివుంటారు. ఈ రెంటిలో ఏదో ఒకటి అయివుంటుంది. అందుకే ఆమె బాధను మింగలేక తన తండ్రి కేసీఆర్‌పైనా, ఆయన పాలనపైనా తీవ్ర ఆరోపణలు చేశారు. కొద్ది రోజులుగా తనలో దాచుకున్న ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ భావోద్వేగానికి గురయ్యారు. కొత్తగా వచ్చినవాళ్లు, ఉద్యమంతో సంబంధం లేని వాళ్లు సైతం తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నారని, అందుకే ఈ విషయాలు చెబుతున్నానని కవిత వ్యాఖ్యానించారు. ఇక కాళేశ్వరం కెసిఆర్ ఎటిఎంగా మారిందని స్వయంగా ప్రధాని మోడీ, అమిత్ షాలు పదేపదే ఆరోపించారు పదేళ్లలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని, అవే డబ్బులతో 25 లక్షలమంది పేదలకు ఇళ్లు ఇవ్వవచ్చునని తాజాగా కవిత కూడా వ్యాఖ్యానించారు. ఉద్యమకారుల సమస్యలు కేసీఆర్‌కు చేరకుండా అడ్డుగోడ కట్టారని విమర్శించిన కవిత ఆనాడు తానూ ఓ సిఎం కూతురుగా, ఎంపిగా ఉన్నానన్న విషయం మరచి పోయారు. ఈ విషయాలన్నీ ఆనాడే అంతర్గతంగా అయినా లేవనెత్తి ఉంటే వాటికి విలువ ఉండేది. తెలంగాణలో అవినీతి లేని పారదర్శక విధానాన్ని చూడాలనుకున్నామని, కానీ జరగలేదని కవిత వ్యాఖ్యానించారు. అంటే కెసిఆర్ అవినీతి పాలన నిజమే అని కవత చెప్పేశారు. పారదర్శకత అన్నది ముసుగు అన్నది కూడా తేలిపోయింది. పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కవిత వెల్లడించారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు చేస్తున్న అవినీతిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని వివరించారు. అమరజ్యోతి, సచివాలయం, అంబేడ్కర్ విగ్రహం, కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగింది. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. 1969 ఉద్యమకారులనూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్‌కు గండికొట్టేశారు. ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయని, అయినా అప్పట్లో చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణ వచ్చాక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయకపోగా పెంచి పోషించారని తప్పుబట్టారు. ధర్నా చౌక్‌ను తీసేయాలని నిర్ణయించినప్పుడు తాను వ్యతిరేకించానని, తెలంగాణ వచ్చాక ధర్నా చౌక్ ఎందుకని.. అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని కేసీఆర్ చెప్పారని, కానీ, అవేవీ అమలు కాలేదని తప్పుబట్టారు. మొత్తంగా కవిత తను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలి. తన వద్ద ఉన్న ఆధారాలను ప్రభుత్వానికి లేదా విచారణకు సమర్పించాలి. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై గళమెత్తాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బాధలు పోతాయన్న వాదనలు తప్పని తేలింది. ఆంధ్రావాళ్లను అన్యాయంగా నిందించిన తెలంగాణ ఉద్యమకారులు ఇప్పుడు కళ్లు తెరవాలి. అసలు ద్రోహులు తెలంగాణ వారే అని గుర్తించి మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.

# 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం



మొదటిపేజీ తరువాయి..

విప్రో సంస్థ విస్తరణ ద్వారా మరో 5 వేల మందికి ఉపాధి ఉంటుందని అన్నారు. 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. ఇప్పటికే 70 జిసిసిలు రాష్ట్రానికి వచ్చాయని.. సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లో ముందుకెళుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే జినోమ్ వ్యాలీ నాలుగో దశ కూడా పూర్తయిందని, ఐటీ కంటే ఎక్కువగా ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని అన్నారు. ఏరోస్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్‌మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది. మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు. చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

## సోయా కొనుగోళ్లపై ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

ఈ బంద్ నిర్వహించారు. సోయా కొనుగోలులో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆర్టీసీ డిపో వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జోగు రామన్నతో సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోలుపై బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత కొంత కాలంగా సోయా రైతులు పడుతున్న ఇబ్బందులపై పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా సోయా కొనుగోలులో గిట్టుబాటు ధరలపై సరైన ఆధారిత విధానాలు లేకపోవడంపై పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బంద్‌కి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బస్సుల రాకపోకలను నేతలు అడ్డుకున్నారు. ఆర్టీసీ డిపో వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా పలువురు నేతలను అరెస్టు చేశారు. జోగురామన్న తమ పోరాటాన్ని విస్తృతం చేయడంలో భాగంగా ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రైతన్నల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై తాము పోరాడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైతులు సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు న్యాయం చేసేవరకు తాము పోరాడు తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్న సమయంలో పోలీసులు భారీ బలగాలతో ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. ప్రజల మౌలిక హక్కులపై అడ్డగోలుగా ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్త తీసుకోవాలని వారిని హెచ్చరించారు. అయితే, ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా మరికొంతమంది నేతలను అరెస్టు చేశారు. ఈ ఘటనతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనల నేపథ్యంలో జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గులాబీ శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. తాము శాంతియుతం గా ధర్నా చేస్తుంటే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాలుష్య నివారణకు ఈవీ పాలసీ అమలు

మొదటిపేజీ తరువాయి..

ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు.

## ఎపి ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90 శాతం పూర్తయ్యాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. రూ.32 వేల కోట్ల పనులు బీఆర్ఎస్ పూర్తి చేసిందని తెలిపారు. రూ.27 వేల కోట్ల బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. కేసీఆర్ వచ్చాక తెలంగాణ నీటి లభ్యత గురించి తెలియజేశారని అన్నారు. ముందే అప్రమత్తమైతే తెలంగాణ నీటి వాటాను కోల్పోయేది కాదని అభిప్రాయపడ్డారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది.

## హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

మొదటిపేజీ తరువాయి..

ఉండాలని జీవో 27లో ఉంది. అతితక్కువ ధరకు భూములు ఇచ్చారు. 22 పారిశ్రామికవాడలను అన్యాక్రాంతం చేస్తున్నారు. ఫార్మాసిటీకోసం రైతుల నుంచి సేకరించిన భూములను ఫోర్త్ సిటీకి ఉపయోగిస్తున్నారు. ఆ భూములపై హైకోర్టు ఆఫిడవిట్ అడిగింది. పరిశ్రమలను మూసివేసేలా ప్రస్తుత పాలసీ ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలో తప్పులు ఉంటే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## కేసీఆర్‌ను కాదు.. రాహుల్‌ను ఉరితీయాలి

మొదటిపేజీ తరువాయి..



అలుగుడు గులుగుడు ఉంటది, సర్దుకుపోవాలన్నారు. లేదంటే.. కాంగ్రెస్ వాళ్లకు సందు దొరుకుతది' అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నిస్సిగ్గుగా ఇచ్చిన హామీలన్నింటినీ మర్చిపోయారని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్‌ను ఉరి తీయాలని రేవంత్ రెడ్డి అన్న కామెంట్స్‌ని ప్రస్తావించిన కేటీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణను తెచ్చినందుకు కేసీఆర్‌ను ఉరి తీయాలా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రైతుల అవస్థలను కూడా కేటీఆర్ ప్రస్తావించారు. యాప్‌లో యూరియా దొరకక రైతులు అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.

## టిక్కెట్ ధరలు పెంచుకునే అవకాశం ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి విడుదల కానున్నాయి. భారీ బ్జడెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం అప్పీలు దాఖలు చేశారు. టికెట్ ధరలు పెంచకుండా గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేశారు. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని నిర్మాతల తరపు న్యాయవాదులు కోరగా, అందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్లపై బుధవారం విచారణ చేయనున్నట్లు తెలిపింది. మరోవైపు 'ది రాజాసాబ్' చిత్ర బృందం ఇప్పటికే టికెట్ ధరల పెంపు విషయమై హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకుంది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లలో రూ.1000 (పన్నులతో కలిపి) పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 (పన్నులతో కలిపి).. 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. కోర్టు ఇచ్చే ఆదేశాలననుసరించి చిత్ర బృందాలు టికెట్ ధరల విషయంలో ముందుకు వెళ్లనున్నాయి.

## వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

మొదటిపేజీ తరువాయి..

లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించడం గురించి ఈ లేఖలో ప్రస్తావించారు. దాదాపు 250 సంవత్సరాలపాటు కాకతీయుల రాజధానిగా కీర్తిగడించి ఘనమైన చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైభవంతో అలరారిన ఓరుగల్లు పట్టణం.. తెలంగాణ వారసత్వ సంపదకు నిలయంగా విరాజిల్లుతోందని వ్యాఖ్యానించారు కిషన్‌రెడ్డి. కాకతీయుల కాలంలో ఇతర రాజ్యాల నుంచి ఎదురయ్యే దండయాత్రల నుంచి రాజధానికి రక్షణ కల్పించటం కోసం ఒక ప్రణాళిక ప్రకారం 7 ప్రాకారాలతో వరంగల్ కోటను ఎంతో పకడ్బందీగా నిర్మించారని పేర్కొన్నారు. ఢిల్లీ సుల్తానులు, హైదరాబాద్ నవాబుల దాడులను ఎదుర్కొన్న కోటని అభివర్ణించారు. నేటికీ కాకతీయుల శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి కోటలో దాగి ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసుకుంటున్నారని వెల్లడించారు కిషన్‌రెడ్డి.

పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు కేంద్రప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ం÷ూఎ) పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, నిర్మాణాల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ వరంగల్ కోటకు చుట్టూ ఉన్న 7 ప్రాకారాల్లో ప్రస్తుతం 3 ప్రాకారాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు కిషన్‌రెడ్డి. 3 ప్రాకారాలతో పాటు ఇతర ప్రాకారాలను కొంతమంది స్థానికులు ఆక్రమించి కోట భూముల్లో అనేక అక్రమ కట్టడాలు నిర్మించారని వెల్లడించారు. వరంగల్ కోట అధీనంలో ఉన్న ఒక స్మారక ప్రదేశమని, దీనికి సంబంధించిన భూములను ఆక్రమించడం, అందులో అక్రమంగా నిర్మాణాలను నిర్మించడం చట్టరీత్యానేరమని చెప్పుకొచ్చారు. వెంటనే ఆక్రమించిన భూములను ఖాళీ చేయాలని కోరుతూ ం÷ూఎ అధికారులు ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు కిషన్‌రెడ్డి. దే విషయాన్ని తెలియజేస్తూ తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ం÷ూఎ అధికారులు 04.11.2022న అలాగే, ఇటీవల 01.12.2025న వరంగల్ జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు లేఖలు రాశానని గుర్తుచేశారు.

# ఆదిలాబాద్‌లో బిఆర్ఎస్ ఆందోళన ఉధృతం



- సోయా రైతుల సమస్యలు పరిష్కరించాలని అదిలాబాదులో బంద్ ప్రశాంతం
- తెల్లవారుజాము నుంచే టిఆర్ఎస్ ఆందోళన
- ఆర్టీసీ బస్సులు బయటకు వెళ్లకుండా డిపో ఎదుట బైఠాయింపు
- మాజీమంత్రి జోగు రామన్నతో సహా పలువురు నాయకులు అరెస్ట్
- పోలీస్ స్టేషన్ తరలింపు
- పట్టణంలో బిఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ
- సోయా రైతుల సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరిక



**ఆదిలాబాద్ బ్యూరో,అబశ్రీశ్రీ జనవరి 6 (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాలో సోయా రైతుల ఎదుర్కొంటున్న సమ స్యను పరిష్కరించాలని డి మాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆందోళనను ఉధృతం చేసింది. గత వారం రోజులుగా రక రకా లుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్న బిఆర్ ఎస్ పార్టీ తాజాగా మంగళవారం ఆదిలాబాద్ బంద్ కు పిలుపు నిచ్చింది. ఈ బంద్ ను విజయ వంతం చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నాయకులు తెల్లవారుజామునుంచే రోడె క్కారు. అదిలాబాద్ డిపో ఎదు ట బస్సులు బయటకు వెళ్లకుం డా డిపో ఎదుట బైటాయించి ధర్నా నిర్వహించారు. తెల్ల వా రు జామున 5:30 గంటలకు ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదు ట ఆందోళనకు దిగారు. బస్సు లు ఎక్కడికక్కడ నిలిచి పోవ డంతో వెంటనే పోలీసులు రం గ ప్రవేశం చేశారు. ఆందోళన వి రఅబశ్రీశ్రీమించాలని ఎంత నచ్చ చె ప్పిఅబశ్రీశ్రీనా వినిపించు కోక పోవఅబశ్రీశ్రీ డంతో పోలీసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ముందుగా ఈ ఆందోళనకు నాయకత్వం వహించిన మాజీమంత్రి జోగు రామన్న ఆ దిలాబాద్ డిపో ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్ట డంతో ఆయనను బలవంతం గా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో ఆగ్ర హించిన బీఆర్ఎస్ పార్టీ నా యకులు ఆందోళన మరింత ఉధృతం చేశారు. పట్టణంలో భారి ర్యాలీ నిర్వహించారు. పురవీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సోయా రైతుల సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సోయా రైతు ల సమస్యలు పరిష్కరించే వరకు తమ ఆందోళన కొనసాగు తుందని హెచ్చరించారు.

**అరెస్టులతో రైతు పోరు ఆపలేరు- మాజీ మంత్రి జోగు రామన్న :** అన్నదాతలు పండించిన పం టల కొనుగోళ్లలో నిబంధన లను తొలగించాలని, పండిన ప్రతి గింజను ప్రభుత్వం మద్ద తు ధరతో కొనుగోలు చేయ డంతో పాటు రైతుల ఇక్కట్లను దూరం చేయాలని మాజీ మంత్రి జోగురామన్న డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీ.ఆర్.ఎస్ ఆధ్వ ర్యంలో చేపడుతున్న పోరు బాటలో భాగంగా మంగళవారం ఆదిలాబాద్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వేకువజామునే మాజీ మంత్రి జోగురామన్న సారధ్యంలో బిఆర్ ఎస్ శ్రేణులు ఆర్టీసీ బస్ డిపో ఎదుట బైటాయించారు. పెద్ద ఎత్తున నిరసన, నినాదాలు చేస్తూ బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. దీంతో డిపోలోనే బస్సులు ఉండి పోయాయి. ఆదిలాబాద్ డిఎస్పీ జీవన్ రెడ్డితో పాటు పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను సముదా యించే ప్రయత్నం చేయగా మాజీమంత్రి నిరసనను విర మించేందుకు ఒప్పుకోక పోవ డంతో ఆయనను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మాజీ మున్సి పల్ చైర్మన్ జోగుప్రేమేందర్ తో పాటు పలువురు నేతలను వా హనాల్లో స్టేషన్ కు తరలించా రు. ఇదే క్రమంలో డిపో ఎదుట తీవ్ర కార్యకర్తలకు పోలీసులకు మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అనంతరం పట్టణ ప్రధాన వీ ధుల గుండా బీ.ఆర్.ఎస్ నేతలు బైక్ ర్యాలీలు చేపట్టి దుకా ణాలను బంద్ చేయించారు. బంద్ కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ తో పాటు వ్యా పార సంస్థలు మద్దతు తెలప డంతో దుకాణాదారులు స్వ చ్ఛందంగా మూసివేశారు. పట్ట ణంలోని వినాయక్ చౌక్, అశో క్ రోడ్, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్, పంజాబ్ చౌక్ మీదుగా బీ.ఆర్.ఎస్ యువ నాయకు డు జోగు మహేందర్ నేతృ త్వంలో బైక్ ర్యాలీ లు చేపట్టి నేతలు నిరసన వ్యక్తం చేశారు. రైతాంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు అనుసరిస్తున్న వైఖ రికి నిరసనగా పెద్ద ఎత్తున ని నాదాలు చేస్తూ ర్యాలీలో పా ల్గొన్నారు. బంద్ నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ సంద ర్భంగా మాజీ మంత్రి జోగురా మన్న మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన నాఫెడ్, మార్క్ ఫెడ్ కొనుగోళ్లు చేయక రైతులు పడరాని పాట్లు పడుతుంటే ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వా లు కనీసం పట్టించుకోవడం లే దని మండిపడ్డారు. రంగు మా రిన సోయా పంటను వెంటనే కొనుగోలు చేయాలని, లేని ప క్షంలో మరిన్ని ఆందోళనలు చే స్తామని హెచ్చరించారు. కేం ద్రం పై ఒత్తిడి తీసుకువచ్చి ని బంధనల సడలింపు చేయా ల్సిన స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల నుండి కనీస స్పందన లేకపోవ డం దురదృష్టకరమని అన్నా రు. విదేశాల దిగుమతులకు 11% సుంకం ఎత్తివేయడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరి గిందన్నారు. కేవలం133 కోట్ల రూపాయలతో పంటలను కొ నుగోలు చేయవచ్చని. అయి నా చలనం లేని ప్రభుత్వం ముందుకు రాకపోవడం సిగ్గు చేటు అన్నారు.కాంగ్రెస్, బిజెపి లు రైతులు వ్యతిరేకించడం సమంజసం కాదని నేడు కిసా న్ కాపాస్ యాప్, యూరియా యాప్, వంటి నిబంధనలతో రై తాంగాన్ని ఇబ్బందుల్లో నెట్టు తుందని అన్నారు. బిజెపి ఎఅబశ్రీశ్రీ మ్మెల్యేలు 8 మంది ఉన్నా అలాగే బీజేపీ ఫ్లోర్ లీడర్ ఉన్న ప్పటికీని అసెంబ్లీలో రైతు సమ స్యలను పరిష్కరించేందుకు నిరసన తెలుపక పోవడం సిగ్గు చేటు అన్నారు.అదేవిధంగా బీ ఆర్ ఎస్ యువ నేత జోగు మ హేందర్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై బీ.ఆర్.ఎస్ పిలు పునిచ్చిన పట్టణ బంద్ కు వ్యాపార, వర్తకులు సహకరిం చి స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారని తెలిపారు. సో యా పంటను పూర్తిగా కొనుగోలు చేయని పక్షంలో పోరాటాల ను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

ఇప్పటికే జిల్లాలో దాదాపు ముప్పై మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వారి ఇక్కట్లను ప్ర భుత్వం పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. రైతుకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాసం నర్సింగరావు, పట్టణ అధ్య క్షులు అజయ్, ఇజ్జగిరి నారా యణ, మెట్టు ప్రహ్లాద్, యూని స్ అగ్బానీ, గంద్రత్ రమేష్, సా జిద్ ఉద్దీన్, లింగారెడ్డి, సేవ్వా జగదీష్, ఘంద్రత్ రమేష్, కొండ గణేష్, దమ్మపాల్, అడప తిరుపతి, బుట్టి శివ, బట్టు సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొ న్నారు.

# ఇచ్చోడలో మరో విలేకరిపై కేసు నమోదు

- వ్యవసాయం భూమి ఫెన్సింగ్ గేటుకి వేసిన తాళం పగల గొ ట్టిన విలేఖరి
- బాధిత రైతు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6, (ప్రజా జ్యోతి) :** తాను విలేకరిని అంటూ ఓ రై తును బెదిరింపులకు గురి చేసి న మరో విలేకరిపై కేసు నమో దు అయింది. గతంలో ఇచ్చోడ కు చెందిన ఇద్దరు విలేకరులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన పోలీసు లు మరో విలేకరి పై కేసు నమో దు చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఆ విలేకరిపై పోలీసులు కేసు నమోదు చేశా రు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇచ్చోడ మండల కేంద్రానికిచెం దిన రైతు ఖలీల్ మొహి ఉద్దీన్ ఖాన్ అనే రైతు తన ఇచ్చోడ శి వారంలో ఉన్న 37 సర్వే నంబ ర్ లోని తన పంట పొలానికి పె న్సింగ్ చేసి గేటుకు తాళం వేసి నారు. అయితే ఓ విలేఖరి నని చెప్పుకుంటున్న బచ్చువార్ ల క్ష్మణ్ అటు వైపు తన పొలం ఉండడంతో ఎవరి అనుమతి లేకుండా, ఎవరిని విచారించ కుండా ఆ తాళం వేసి ఉన్న గే టు తాళం పగల గొట్టి లోనికి ప్రవేశించాడు. ఇదేమిటి అని ఆ రైతు అడిగితే నేను విలేఖ రిని అని, ఆ తాళం ఎందుకు వేశావు, నీ సంగతి చూస్తా అని బెదిరించాడని ఆ రైతు తెలిపారు. గతంలో నీ పొలంకు వెళ్లే ధారి నాకు విక్ర యించు లేకుం టే నా తడాఖా చూపిస్తా అని బెదిరించాడని, అంతే కాకుం డా ట్రాక్టర్‌ను లోనికి తీసుకు వె ళ్లాడని ఆ రైతు వాపోయారు. దీంతో ఆ రైతు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు సెక్షన్ 329/3, 324/4, 351/2 ఐపిసి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.


# దీపమే ఆదివాసీలకు ఆరాధ్య దైవం

- పుల్లికాహచర్‌లో జంగుబా యి దేవత





**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 6, (ప్రజా జ్యోతి) :** పుష్యమాసం వచ్చిందంటె చా లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గ్రామాలు డోలు డప్పు వాయిద్యాలతో సందడి వాతావరణం తో నిండిపోతాయి. ఆదివాసీలు నియమ నిష్ట లతో ప్రత్యేక పూజలు చేస్తూ తమ దైవాలను కొలుస్తుంటారు. ఆది వాసీలకు ప్రకృతితో విడదీయరాని బంధం. వారి అలవాట్లు, ఆచారాలు ప్రకృతి తోనే ముడిపడి ఉంటాయి. కొం డా కోనల్లో జీవనం. అడవే జీవనాధారం. వారి వేష ధారణ, పూజలు, పండుగలు, జాతరలు ఇలా ప్రతి అంశంలోనూ వీరిశైలి భిన్నంగా ఉంటుంది. ప్ర తినెలా ఒక్కో మాసంలో ఒక్కో పూజా కార్యక్రమం ఉంటుంది. వారికి అనుగుణంగా ప్రత్యేక నియమ నిబంధనలు. ఆదివా సీలు వారి తెగల రూపంలో జీవిస్తున్న గోండుల ప్రత్యేకత లుఅన్నీ ఇన్నీకావు. వారి సం స్కృతి, సంప్రదాయాలు ఆశ్చ ర్యం కలిగించేవే. ముఖ్యంగా పుస్య మాసంలో ఆదివాసీలు భక్తి శ్రద్ధలతో తమ ఆరాధ్య దై వ మైన జంగుబాయిని ప్రత్యే కంగా కాలినడకన వెల్తూ కు టుంబ సమేతంగా గ్రామస్తు లంతా కలిసి ఎడ్ల బండ్లపై వె ళ్ళి దర్శించు కుంటారు. భారత దేశంలోని ఆదివాసీలకు ఆది దైవం జంగుబాయి. జంగు బా యి జాతర ఎంతో ఆనందంగా, ఆహ్లాదంగా కొనసాగుతోంది. పుష్య మాసంలో నెల రోజుల పాటు ఆదివాసీలు నియమ నిష్టలతో ఉంటు జంగుబాయి ని దర్శించుకునేందుకు పెద్ద ఎ త్తున తరలి వెళ్లి దేవత అనగా నే మనమంతా ఓ ఆకారం అని ఊహిస్తారు. కానీ ఇక్కడ ఆది వాసీల దేవతంటే ఒక వెలుగు అంతే. చీకట్లను పారద్రోలే దీ పాన్ని జంగూబాయి దేవతరూ పంగా వీరు ఆరాధిస్తారు. దట్ట మైన అడవిలో ఓ నది పక్కన ఎత్తైన కొండ మధ్యలోని గుహలోపల కాంతులు వెదజల్లే దీప మే జంగుబాయి దేవ. ఆ దీపం ఉంచిన స్థలమే జంగూ బాయి మహాళ్. గుహలోపలికి వెల్లాలంటే కొంచెం కష్టపడి నది లో తమ ఇంటి దైవాలకు పూ జలు చేసి స్నానాలు చేయించి, నలుమూలలు (నాలుగు దిక్కు లు) దండంపెట్టి మొక్కుతారు. తమ ఇంటి దైవాల ప్రతిమల కు స్నానాలు ఆచరించి పూజ లు చేస్తా రు. డోలు వాయిద్యా ల నడుమ పూజలు చేసి పున కాలు, విన్యాసాలతో బయలు దేరు తారు. టొప్లకాస నుండి రావుడ్ పేన్ ను దర్శించుకుం టారు. అక్కడ తమ నైవేద్యాల ను దైవాల ప్రతి మల గుళ్ళలో పెట్టి మొక్కులు చెల్లించి, అవ్వ ల్ పేన్ ఆలయంలో పూజలు చేస్తారు. అవ్వల్ పేన్ పూజ ద ర్శనం అయ్యాక అక్కడ నుండి జంగుబాయి మహాళ్ వద్దకు చే రుకొని, రాయి తాడ్ పేన్ కు పూజలు చేసి జంగు బాయి గుహపైకి ఎక్కి గుహ లోపల జంగుబాయి దీపాన్ని దర్శించు కుంటారు. ఈ గుహలో ఉన్న దీపమే జంగుబాయి. పూర్వం ఇక్కడికి జంగుబాయి దీపం రూపంలో వచ్చినట్లు ఆదివాసీ లు భావిస్తారు. జంగు బాయి ని దర్శించు కోవడంతోనే ఆది వాసీల కంతా మంచి జరి గింద ని చెబుతున్నారు. ప్రతి యేటా పుష్యమాసంలో జంగు బాయి కి ప్రత్యేక పూజలు చేయడం తో అంతా మంచి జరుగు తుం దని ఆదివాసీల నమ్మకం. జం గుబాయి పూజల అనంతరం అందరు కలిసి తమ తమ కు టుంబాలతో సందడిగా వివిధ రకాల వంటకాలు తయారు చే సి ముందుగా తమ దైవాలకు నైవేద్యం పెట్టి ఆ తరువాత అందరు కలిసి విందు చేస్తారు. స్వచ్ఛమైన నువ్వుల నూనే, ఇ ప్ప నూనెలతో నైవేద్యం పెట్టా క ఆ నూనెలతోనే మహిళలు వంటకాలు గారేలు, బూరేలు అప్పాలు చేస్తారు. ఇవి ఆదివా సీలకు ప్రత్యేకమైనవి. దీపమే ఆదివాసీలకు ఆరాధ్య దైవం. పుష్యమాసంలో నెలవంక కనిపించిన రోజు నుండి పుస్య అమవాస్య వరకు ఆదివాసులు పవిత్ర మాసంగా భావిస్తారు. తమ ఇల్లు, వాకిలి అంత శు భ్రంగా చేసి ఆవుపేడఅబశ్రీశ్రీతో అలు కుచల్లి పవిత్రంగా ఉంచుకుం టారు. నెలరోజుల పాటు ఆది వాసీలు తప్ప ఎవరిళ్ళలోను కనీసం మంచినీళ్ళు కూడా తా గరు. నెల రోజుల వరకు పాదఅబశ్రీశ్రీ రక్షలు ధరించరు. ఇంటి ఆవరణలో కూడా అవి లేకుండా చూ సు కుంటారు. నిషా పాని మద్యానికి దూరంగా ఉంటారు. జంగు బాయిని కొలిచే భక్తులు బయట భోజనాలు చేయరు. హోటల్‌లో భోజనం, తాగునీరు కూడా ముట్టరు. ఇంటి వంటకే పరిమితం అవుతారు. జంగు బాయి వద్దకు వచ్చే భక్తులు చాలా మంది కాలినడ కనే వస్తుంటారు. దూర ప్రాంతాల వారు వాహనాల్లో వస్తుంటారు. ఈ జంగుబాయి పుణ్యక్ష త్రంలో ముందుగా ఎనిమిది గోత్రాల వారు, కటోడాలు ప్రకటించిన రోజున నియమ నిష్టలతో జంగు బాయి సన్నిధికి వెళ్లి రాత్రిపూట దీపా రాధఅబశ్రీశ్రీన కార్య క్రమం నిర్వహించి ప్రత్యేక నైవే ద్యం సమర్పిస్తారు. అప్పటి నుండి వారు అక్కడే ఉంటూ నిత్యం హాజరయ్యే భక్తులకు ముందుండి సంప్రదాయ పూజలు చేయిస్తారు. భక్తులు నడుచుకుంటూ వచ్చే సమయంలో ఎక్కడైనా ఆగాల్సి వస్తే పూజా సామగ్రి ఉన్న గంపను ఎక్కడ ఎడితే అక్కడ పెట్టకుండా నేలపై మూడు రాళ్ల ను పేర్చి నీటి తో శుభ్రం చేసి గో మూత్రం చల్లిన తర్వాతే అక్కడ ఉంచుతా రు. తమ తమ గ్రామాల నుండి సైతం వారి వారి కుటుంబ దై వాలను జంగుబాయి సన్నిధి లోకి తిసుకొచ్చి గంగ స్నానం చేయిం చి తమ సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహిస్తా రు. ఆదివాసీ తెగలలోని గొం డు, కొలాం, ప్రధాన్, తోటి, మన్నేవార్ ఇతర తెగల వారు వారి వారి సాంప్రదాయ కట్టుశబా ట్లానుసరించి వారి దైవాలైన జంగుబాయి, భీమ య్యక్, జం గున్ భుయ్యా రీ, భీందేవ్, భౌ ర్ పేన్, డొల్లార అవ్వల్ పెన్, కావడా పేన్ ఇలా ఒక్కోక్కరికి ఒక్కో దేవతల పేర్ల రూపంలో కొలుస్తుంటారు. వారి డోలు వాయిద్యాలు, వారి సాం ప్రదాయ విన్యాసాలు, దేవతల వద్ద పూనకాలు, నృ త్యాలు ఇవన్ని అడవికి ఆదివాసీల కి అనుసందానం గా, అద్ధంగా నిలుస్తున్నాయి. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు అన్ని ఇన్ని కావు. చెప్పలేనన్ని వి. ఈ జంగు బాయి పుణ్య క్ష త్రంలో ప్రతిచోట ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు చాలా భిన్నంగా స్పష్టంగా కని పిస్తాయి. ఇంత ఆధునిక యుగంలోను కూడా ఆదివాసీలు తమ పూర్వకాలం నుండి పాటి స్తూ వస్తున్న సంస్కృతి సాంప్ర దాయాలను మరిచిపోకుండా అన్ని విధాలుగా తమ ఆచార వ్యవహారాలను పాటిస్తున్నారు. రైతులు పండించిన వడ్లను ఇంటి వద్దనే రోళ్లలో దంచి సేకరించిన బియ్యాన్ని పూలో వాడుతారు. నైవేద్యం కోసం నియమాలతో ఉన్న వారే పు రాతన పద్దతు (గానుగ) తో తీసిన నువ్వుల నూనె వాడు తారు. జంగు బాయి దీపారా ధన కోసం స్వచ్ఛమైన నువ్వుల నూనె, లేకుంటే ఆముదం నూ నె మాత్రమే వాడుతారు. జంగు బాయి వద్దకు వెళ్లేటప్పుడు కూ డా డోలు, సన్నాయి. కాలి కోం, తుడుం వాయిద్యాలు వాయి స్తూ వెళతారు. ఈ వాయిద్యాలతోనే జంగు బాయి కొలువైన గుహలోపలికి వెళ్లి కటోడా దేవారి సమక్షంలో వెళ్లి జంగు బాయిని దర్శించుకుని దీపారా ధన చేసి నైవేద్యంతో ప్రత్యేక పూజలు నర్వహిస్తారు. అక్కడి నుంచి వచ్చాక అవ్వల్ పేన్, రావుడ్ పెన్ వద్ద మేకలు, కోళ్ల ను బలిచ్చి మొక్కులు చెల్లించు కుంటారు. వండిన ప్రతి వంట కాన్ని దైవాలకు నైవేద్యం పెట్టాకే సహ పంక్తి భోజనాలు చేస్తారు. వచ్చిన ప్రతి ఒక్కరు ఒకరాత్రి ఇక్కడే ఉండి సాంప్రదాయ భక్తి పాటలు పాడుతూ జంగుబా యిని ఆరాధిస్తారు. తెల్లవారు జామున ఉదయం సంప్రదాయ వాయిద్యాల నడుమ నృత్యా లు చేస్తూ సంబురాలు చేసుకు ని తమ తమ గమ్య స్థానాలకు తిరిగి వెళతారు. జంగుబాయి జాతర సమయంలో దేవతరక్షణ కోసం ఎనిమిది గోత్రాలకు సంబంధించిన తెగలు పనిచే స్తాయి. గోత్రాన్ని బట్టి పని విభజన చేసుకుంటూ ముందుకు సాగుతారు.



# రంగు మారిన సోయాబీన్ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**జిల్లా సోయాబీన్ రైతుల సమ స్యను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6,)ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని, సోయాబీన్ ముఖ్య పంటగా రైతులకు ఆదాయ వ నరుగా ఉందని ఎమ్మెల్యే పా యల్ శంకర్ అసెంబ్లీలో తెలి పారు. అయితే ఈ ఏడాది వా తావరణ పరిస్థితుల కారణం గా సోయాబీన్ పంటలో రంగు మారిందని పేర్కొన్నారు. ప్రస్తు తం అమలులో ఉన్న ఫీూు (ఫ్మీఅతీ ాజవతీుష్రవ ాబఖ్రీశ్‌ఏ) నిబంధనల ప్రకారం రంగు మారిన సోయాబీన్ కొనుగోలు కు అర్హత లేకపోవడం వల్ల రై తులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొం టున్నారు అని ఆయన ఆందో ళన వ్యక్తం చేశారు. ఈ విష యంలో కేంద్ర ప్రభుత్వం ముం దుకొచ్చి, రంగు మారిన సో యాబీన్ కొనుగోలులో వచ్చే నష్టాన్ని 50 శాతం వరకు భరిం చేందుకు సిద్ధంగా ఉందని స్ప ష్టం చేసిన విషయాన్ని సభ దృ ష్టికి తీసుకువచ్చారు. అందు వల్ల, రైతుల ప్రయోజనాల దృ ష్ట్యా మిగిలిన నష్టాన్ని రాష్ట్ర ప్ర భుత్వం భరించి, రంగు మారిన సోయాబీన్‌ను కూడా కొనుగో లు చేయాలని ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ గట్టిగా డిమాండ్ చే శారు. ఇలా చేస్తేనే అదిలాబాద్ జిల్లా రైతులకు న్యాయం జరిగి, వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని అన్నారు. రైతులను ఆదుకునే దిశగా రాష్ట్ర ప్ర



భుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయ న అసెంబ్లీలో కోరారు. **ఇళ్ల నిర్మాణ సామగ్రి సరఫరా బాధ్యత మహిళా సంఘాలకు ఇవ్వాలి-ఎమ్మెల్యే పాయల్ శంకర్ :** మంగళ వారం శాసనసభ సమావేశాల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కీలక అంశాలపై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చే స్తున్న ఇందిరమ్మ ఇళ్లు, కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాస్ యో జన,గృహ నిర్మాణాలకు అవ సరమైన నిర్మాణ సామగ్రి సర ఫరా బాధ్యతను మహిళా సం ఘాలకు (మహిళా సంఘాలు/స్వయం సహాయక సంఘాలు) అప్పగించాలని ఆయన ప్రభు త్వాన్ని కోరారు.ఈ గృహ ని ర్మాణ పథకాల కోసం సుమారు రూ. 30,000 కోట్ల విలువైన సామగ్రి అవసరమని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ బాధ్యతను మహిళా సం ఘాలకు అప్పగిస్తే, వారికి రూ. 7,000 నుంచి 8,000 కోట్ల వర కు మార్జిన్ లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనివల్ల మహిళా సంఘాల ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు.అలాగే, ప్రభుత్వ హాస్టళ్లకు అవసరమై న వస్తువుల సరఫరా కోసం ప్రస్తుతం రాష్ట్ర స్థాయి లేదా జిల్లా స్థాయిలో టెండర్లు పిలవ డానికి బదులు ఆ బాధ్యతను కూడా మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇది మహిళా సాధి కారతకు తోడ్పడ డమే కాకుం డా, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మహిళలకు ఆర్థిక స్వావలం బన కల్పించే దిశగా ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# నిర్మల్ పోలీస్ స్పెషల్ డ్రైవ్

- మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టి - చోరికి గురైన 83 సెల్ ఫోన్ల రికవరీ
- తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల విలువ గల ఫోన్లు రికవరీ - రెండు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల,ఇరవై వేల రూపాయల విలువ గల ఫోన్లను బాధితులకు అప్పగింత - మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా ఒఒ.ఎవఅతీ.స్త్రశీజ.అఅ లో రిజిస్టర్ చేసుకోవాలి
- సెకండ్ హ్యాండ్ మొబైల్స్‌లో చోరీ ముఠాలను గుర్తించాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశం

**నిర్మల్, జనవరి 06 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సీఈఐఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి 83 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 83 మొబైల్ ఫోన్లు(తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల విలువ గల ఫోన్లను) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సీఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో




వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1910 ఫోన్లు(సుమారుగా రెండు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల,ఇరవై వేల రూపాయల విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు.సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.వినియోగ దారులు,సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనేటప్పుడు అవి ఎక్కడి నుండి వచ్చినవి, చోరీకి గురైనవో కాదో సరిచూసుకోవాలని, అనుమానం ఉన్న ఫోన్లను కొనరాదని తెలిపారు. అంతేకాకుండా ఒకే వ్యక్తి వద్ద లేదా కొద్ది మంది వద్ద పెద్ద సంఖ్యలో మొబైల్స్ దొరికితే, వారు ఏదైనా చోరీ ముఠా లేదా అనుమానాస్పద కార్యకలాపాలలో భాగమా అనే దానిపై సమగ్ర విచారణ చేయాలని అడిషనల్ ఎస్పీకి ప్రత్యేక సూచనలు ఇచ్చారు.సీఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకే తికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# కడ్తాల్ ఉపసర్పంచ్ నీ సన్మానించిన జడ్పీ మాజీ చైర్ పర్సన్ దంపతులు




**సోన్, జనవరి 06(ప్రజా జ్యోతి) :** సోన్ మండలం కడ్తాల్ గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నికైన పుట్టి అక్షయ సాయిరాం దంపతులను మంగళవారం ఇందిరానగర్ లో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వి. శోభారాణి, నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శోభారాణి సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ గ్రామ ఉపసర్పంచు గా ప్రజలతో ,పాలకవర్గంతో మమేకమై గ్రామ అభివృద్ధిలో నిస్వార్ధంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు గుర్తుండిపోయేలా అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలు అమలు చేయడంలో సమర్ధవంతంగా మీ పాత్ర ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు బర్మ రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పరికరాల అందజేత




**బోథ్, జనవరి 6 (ప్రజా జ్యోతి) :** బోథ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ సాయి సోమవారం తన సిబ్బందితో కలిసి మండలంలోని సాంగ్వి పల్లె గ్రామానికి చెందిన పలువురు యువకులకు క్రీడ పరికరాలను అందజేసినట్లుగా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్క యువకుడు ఆసక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండడమే కాకుండా అనవసర విషయాల జోలికి పోకుండా, మంచి విషయాలను పెంపొందించుకోవాలని చెప్పారు. అలాగే క్రీడలలో నైపుణ్యం పెంచుకోవడం మూలంగా ఉత్తమ క్రీడాకారులుగా మారడమే కాకుండా, సమాజంలో మించి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ రైటర్, మోహన్ రాథోడ్, పోలీస్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.



# చైనా మాంజను నివారిద్దాం అటవీ ఉప క్షత్ర అధికారి

**సారంగాపూర్, జనవరి 06,ప్రజాజ్యోతి :** మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో చైనా మాంజాను నివారిద్దాం కాటన్ దారంతో గాలిపటా లను ఎగురవేద్దాం అనే నినాదంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించరు. సంక్రాంతి పండుగ వేళ చైనా మాంజా వినియోగించి మానవులకు పశుపక్షదులకు పర్యావరణానికి హాని కలిగించవద్దని దానివల్ల పర్యవసనాలను తెలియజేశారు.అటవీ,వన్యప్రాణి సంరక్షణ చట్టాలపై విద్యార్థులకు అటవీ ఉప క్షత్రాధికారి మహమ్మద్ నజీర్ ఖాన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్, ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్, అధ్యాపకులు, సుజాత, వెన్నెల ఎఫ్.బి.ఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

### - వైద్య కళాశాల భవన పనుల పరిశీలన: గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, జనవరి 6 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనుల్ని వేగంగా పూర్తి చేసి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య కళాశాల భవనంతో పాటు, మెన్స్ వసతి గృహ భవనాన్ని, మెస్, పార్కింగ్





ఏరియాను కూడా పరిశీలించి ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 15వ తేదీ లోపు పూర్తి చేసి అప్పగించే విధంగా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా మిగతా పనులను అనుకున్న గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ లోపు కళాశాల భవనాన్ని అప్పగించే విధంగా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. మెన్స్ హాస్టల్ భవనాన్ని సందర్శించినకలెక్టర్ వైద్య విద్యార్థులకు కల్పించిన సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు ఆడుకోవడానికి మైదానాన్ని చదును చేసి సౌకర్యంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, ప్రభుత్వం వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల సమిష్టి కృషి అవసరం":జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

### జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ప్రమాదాల నివారణపై దృష్టి

గద్వాల జనవరి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి): రోడ్డు ప్రమాదాల నియంత్రణ కొరకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు.కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలసి కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. నేషనల్ హైవే అథారిటీ,ఆర్ అండ్ బి,రవాణా శాఖ,ఆర్టీసీ,పంచాయతీరాజ్,వైద్యారోగ్య, మున్సిపల్,పోలీస్,ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాల గురించి,ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించి కీలక సూచనలు చేశారు.ప్రమాదాలను నివారించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో,సమిష్టిగా కృషి చేయాలన్నారు.జనవరి 01వ,తేది నుండి నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేయాలన్నారు.బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలించే విధంగా ఏర్పాట్లు చేసి ప్రాణాలను కాపాడాలన్నారు.

డి యం యఫ్ టీ,ఆర్ అండ్ బి,జాతీయ రహదారుల నిధులతో ప్రమాదకర ప్రమాదాల నివారణకు అవసరమైన పనులను చేపట్టడం



జరుగుతుందని ఇట్టి పనులను జనవరి మాసాంతం వరకు పూర్తి చేయాలని సూచించారు.ఎర్రవల్లి జంక్షన్ వద్ద బ్యారికేడ్లు, బీచుపల్లి వద్ద ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు.స్కూల్,ప్రైవేట్ బస్సులన్నింటికి ఫిట్నెస్ పరిశీలించాలని రవాణా అధికారులకు సూచించారు.జాతీయ రహదారుల వద్ద ఉన్న గ్రామాలలో ప్రమాదాల నివారణకు మండల స్థాయిలో మండల స్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా రూపొందించాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,జిల్లాలో గత సంవత్సరం 66 ఆక్సిడెంట్ లు జరిగాయని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రతి జనవరి మాసంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నందున విద్యార్థులు,యువతకు ప్రమాదాల పట్ల అవగాహన కాలించాలని సూచించారు.జిల్లాలో నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమం అమలు చేసేందుకు ఆలోచించడం జరుగుతుందన్నారు.పాదచారుల ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నావని,రాబోయే రోజులలో ఇట్టి ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం పక్కాగా అమలు చేయడం జరుగుతుందని,2026 లో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు,నేషనల్ హైవే అథారిటీ అధికారి కోటా బాబు,ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి,పోలీస్,రవాణా,వైద్యశాఖ,విద్యా శాఖ,ఆర్టీసీ,శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటరు జాబితా అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు

### - డబుల్ ఓట్లు, ఫోటోలు లేని ఓటర్లపై చర్యలు తీసుకుంటాం
### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 6 (ప్రజా జ్యోతి): మున్సిపాలిటీల్లో ప్రచురించిన ఓటరు జాబితా పై రాజకీయ పార్టీల అభ్యంతరాలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి మున్సిపాలిటీల్లో ప్రచురించిన ఓటరు జాబితా పై రాజకీయ పార్టీల అభ్యంతరాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితాలో ఫోటోలు లేకపోవడం సహా, డబల్ ఓట్లు, తప్పుగా వార్డులు మ్యాప్ కావడం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వాటిల్లో సౌకర్యాలపై పలు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యంతరాలపై కలెక్టర్ స్పందిస్తూ ప్రస్తుతం ప్రచురించిన ఓటరు జాబితాలో ఫోటోలు లేని విషయం వాస్తవమని, ఫోటోలతో కూడిన ఓటరు జాబితా ప్రచురించే విధంగా ఎన్నికల సంఘానికి నివేదిస్తామని తెలియజేశారు.



అదేవిధంగా డబుల్ ఓట్ల అంశంపై అటువంటివి ఏవైనా ఉంటే తప్పనిసరిగా డిలీట్ చేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టిలో ఏవైనా ఇంకా ఉంటే అధికారులకు సమర్పించితే డిలీట్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వార్డు మ్యాపింగ్ లో తప్పుల్ని కూడా అభ్యంతరాల ఆధారంగా సరి చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా మున్సిపాలిటీల్లో గ్రామీణ ఓటర్లు నమోదయి ఉంటే వారిని తప్పనిసరిగా తొలగించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల దృష్టిలో అలాంటి ఓటర్లు ఎవరైనా ఉన్నట్లు తెలిస్తే అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా తొలగించవచ్చని సూచించారు. అనంతరం 10వ తేదీన ఫైనల్ డ్రాఫ్ట్ పబ్లిక్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి ఓటర్ జాబితా కాపీలను తప్పనిసరిగా ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ 2000 పైగా ఓటర్లు ఉన్న వార్డుల్లో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. మిగతా వార్డుల్లో రెండు పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో భూభారతి సమస్యల సమగ్ర పరిశీలన:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి): ద్విచక్ర వాహనంపై క్షేత్రస్థాయిలో భూభారతి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పరిశీలించారు.భూభారతి సమస్యల పరిష్కారం కోసం చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు.మంగళవారం కేటిదొడ్డి మండలం పాగుంట గ్రామ శివారులోని 103 సర్వే నంబర్లో భూభారతి కింద పట్టా భూములు నిషేధిత భూముల జాబితాలో ఉండటంతో ఏర్పడిన సమస్యపై దరఖాస్తు చేసుకున్న స్థానిక రైతులను కలెక్టర్ ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో దారి సరిగా లేకపోవడం వల్ల బైక్పై వ్యవసాయ భూముల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సంబంధిత భూముల పూర్వ రికార్డులు,సర్వే వివరాలు,డాక్యుమెంట్లను సమగ్రంగా కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భూభారతి రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ప్రకారం నిషేధిత భూములపై వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్వపు రికార్డులు,సర్వే డాక్యుమెంట్లు,ఫీల్డ్ సర్వే ఆధారంగా పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి దరఖాస్తును న్యాయపరమైన విధానంతో,పారదర్శకంగా,ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు.అనంతరం కేటిదొడ్డి మండలం,కేటీదొడ్డి గ్రామంలోని 67 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తులో ఉన్న మిస్సింగ్ సర్వే నంబర్లను ఫీల్డ్లో స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక రైతులు,భూయజమానుల సమస్యలు,అభ్యంతరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ,రెవెన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో గురువుగా మారిన జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరై బాగా చదువుకునేలా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ఎల్లప్పుడూ వారిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.మంగళవారం కేటిదొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుండి పాఠశాల నిర్వహణ,విద్యార్థుల హాజరు,బోధన విధానం,సౌకర్యాలపై సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రతిరోజూ తరగతులకు హాజరై,శ్రద్ధతో చదువుకోవాలని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల ఎఫ్.ఆర్.ఎస్ హాజరు యాప్ ను పరిశీలించి,ఉపాధ్యాయులు అందరూ పాఠశాలకు సకాలంలో హాజరై 100% హాజరు నమోదు కావాలన్నారు.విద్య అనేది భవిష్యత్తుకు పునాది కాబట్టి హాజరును అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి,వారి తెలుగు మరియు ఆంగ్ల భాషా నైపుణ్యాలను పరిశీలించి వారికి విద్యాబోధన చేశారు.కొంతమందిని బోర్డుపై చదివించడంతో పాటు ప్రశ్నలు అడిగి వారి విద్య సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు చదవడం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రాథమిక విద్యే జీవితానికి పునాది అని పేర్కొంటూ,అక్షరాభ్యాసం, చదవడం,రాయడం,అర్థం చేసుకునే నైపుణ్యాలు పక్కాగా నేర్పాలని సూచించారు. పునాది బలంగా ఉంటేనే ఉన్నత విద్యలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు.అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,మెనూ ప్రకారం పరిశుభ్రమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమైనదని, విద్యతోపాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధలు వహించాలన్నారు.విద్యా ప్రమాణాల మెరుగుదలకు అధికారులు,ఉపాధ్యాయులు,వారి తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని సూచించారు.తదుపరి,గ్రామపంచాయతీలో పెన్షన్ పంపిణీ వ్యవస్థను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.పోస్టల్ ద్వారా వచ్చే పెన్షన్లు సమయానికి అందుతున్నాయా, బయోమెట్రిక్ ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా అని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.పెన్షన్ డబ్బులు సమయానికి అందించబడాలని,బయోమెట్రిక్ విధానాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో కలెక్టర్ మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,తహసీల్దార్ హరికృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి,సర్పంచ్ అంజనప్ప,పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ,పోస్టాఫీసు అధికారి లక్ష్మణ్,గ్రామ ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలో టీబీ, రెటినోపతి స్క్రీనింగ్ వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు

వనపర్తి ప్రతినిధి, జనవరి 6 (ప్రజా జ్యోతి): జిల్లాలో క్షయ (టీబీ) వ్యాధి నిర్ధారణ స్క్రీనింగ్తో పాటు డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు రెటినోపతి స్క్రీనింగ్ను వీలైనంత ఎక్కువమందికి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. మిషన్ మధుమేహ 'దృష్టి' కార్యక్రమంలో భాగంగా డయాబెటిస్ బాధితులకు చేపడుతున్న రెటినోపతి స్క్రీనింగ్ పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఉన్న సుమారు 19 వేల మంది డయాబెటిస్ వ్యాధిగ్రస్తులందరికీ ఈ స్క్రీనింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు రెటినోపతి ద్వారా దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించిన అనుమానితులకు వెంటనే చికిత్స అందించాలని ఆదేశించారు. ఏప్రిల్ చివరి నాటికి ప్రతి డయాబెటిస్ ఉన్న వ్యక్తికి రెటినోపతి స్క్రీనింగ్ పూర్తిచేయాలని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో డోర్ టు డోర్ విధానంలో క్షయ వ్యాధి నిర్ధారణ స్క్రీనింగ్ను మరింత వేగవంతం చేయాలని చెప్పారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ప్రతిరోజూ కనీసం 100 మందికి టీబీ ఎక్స్రే పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో నిర్ధారణ అయిన 584 మంది క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు కూడా ఎక్స్రే పరీక్షలు చేయాలని ఆదేశించారు.

కొన్ని మండలాల్లో గర్భిణీల ఏఎన్సీ రిజిస్ట్రేషన్లు తగ్గినట్లు నివేదికలు ఉన్నాయని, ఆయా మండలాల్లో క్షేత్రస్థాయిలో ఆశాలు, ఏఎన్ఎంలతో సమీక్షలు నిర్వహించి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లాలో నవజాత శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచేందుకు పీహెచ్సీలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. రాబోయే నెలలో ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీల




వివరాలను ముందుగానే సేకరించి, వారితో సంప్రదింపులు జరిపి పీహెచ్సీలలోనే డెలివరీలు జరిగేలా మెడికల్ ఆఫీసర్లు చొరవ తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో సి సెక్షన్ డెలివరీ రేటు అధికంగా ఉన్న చోట్ల అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. సాధారణ ప్రసవాలను కూడా సి సెక్షన్ చేస్తున్నట్లు తేలితే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అలాగే నవజాత శిశువులకు సకాలంలో అన్ని రకాల టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే సవరిస్తాం

### -నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జనవరి 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఓటరు ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే సవరిస్తామని నాగర్ కర్నూల్ సవరిస్తామనిజిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఓటర్ జాబితా సవరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 3 మున్సిపాలిటీల్లోని వార్డుల వారీగా ఓటర్ల జాబితా అభ్యంతరాల పైమున్సిపాలిటీల వార్డుల వారీగా ఇదివరకే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ముసాయిదా ఓటర్ల జాబితాను జనవరి 1న నోటీసు బోర్డులపై వార్డుల వారీగా ప్రచురించడం జరిగిందని, ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సకాలంలో సమర్పించాలని సూచించారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10నప్రచురించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం కోరారు. నాగర్ కర్నూలు జిల్లా పరిధిలోని మూడు మున్సిపాలిటీలు, నాగర్ కర్నూల్, మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు, 48 పోలింగ్ కేంద్రాలు , కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు, 44 పోలింగ్ కేంద్రాలు , కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 19 వార్డులు, 38 పోలింగ్ కేంద్రాలు , తెలిపారు. ఇప్పటివరకు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో 28, అభ్యంతరాలు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 2, అభ్యంతరాలు కొల్లాపూర్ మున్సిపాలి





టీలో 50, అభ్యంతరాలు వచ్చాయని వాటిని అన్నిటిని వెంటనే పరిష్కరిస్తామని, ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఒక వార్డుకు సంబంధించిన ఓటర్ మరో వార్డులో ఓటర్ గా ఉన్నట్లయితే ఈనెల తొమ్మిదో తేదీ నాటికి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలపాలని జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు కోరారు. ఫామ్ 7 లేకుంటే ఏ ఒక్క ఓటరు తొలగించడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు గుర్తించిన, డూప్లికేట్, డబల్ ఓట్లు, చనిపోయిన, ఇతర ప్రాంతాలకు, తరలి వెళ్లిన ఓటర్ల వివరాలను తమకు అందిస్తే పరిశీలించి ఫామ్ 7 ద్వారా తొలగిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మూడు మున్సిపాలిటీల పరిధిలోని వార్డుల వారీగా జాబితా ప్రచురించడం జరిగిందని, ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ నెల 9వ తేదీ నాటికి అధికారులకు తెలియపరచాలని, ఈనెల 10వ తేదీన తుజజాబితా విడుదల కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల కు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మండలాల వారీగా పెండింగ్ సర్వే పనులు వెంటనే పూర్తి చేయాలి

### - ఎఫ్లైన్ పిటిషన్లు ఫీల్డ్లోనే పరిష్కరించండి : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలోని అన్ని మండలాల సర్వేయర్లతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ తన చాంబర్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో పెండింగ్లో ఉన్న సర్వే పనులను వాయిదా వేయకుండా సమయానికి పూర్తి చేయాలని ఆయన సర్వేయర్లను ఆదేశించారు. ఎఫ్లైన్ పిటిషన్ల (ఎఫ్-లైన్ అప్లికేషన్లు) విషయమై మాట్లాడిన అదనపు కలెక్టర్



పిటిషన్లు వచ్చిన వెంటనే ఫీల్డ్కు వెళ్లి, అక్కడి పరిస్థితులు పరిశీలించి, ప్రజలకు ఆలస్యం లేకుండా పరిష్కారం ఇవ్వాలని సూచించారు. భూసర్వే కేసుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

సర్వే సంబంధిత పనుల్లో నిర్లక్ష్యం, ఆలస్యం చోటు చేసుకోకూడదని హెచ్చరించిన మధుసూదన్ నాయక్

ప్రతి మండలంలో పెండింగ్ కేసుల వారీగా పురోగతి నివేదికను సమయానుకూలంగా సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అశోక్తో పాటు అన్ని మండలాల సర్వేయర్లు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం





**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 06, (ప్రజాజ్యోతి) :** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ భవాని నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీఆర్‌డీఏ అధికారులు, పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ చీఫ్ ప్రమోటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఆత్మవిశ్వాసం, నమ్మకానికి ప్రతిరూపమని అన్నారు. ప్రస్తుతం పరకాల ఇందిరా మహిళా డైరీకి 10 వేల మందికి పైగా సభ్యులు ఉన్నారని తెలిపారు. గేదలు లేని మహిళలకు సబ్సిడీ రుణాలు, గడ్డి విత్తనాలు, మందులు, తక్కువ ధరలో దాన, వెటర్నరీ సేవలు అందిస్తామని చెప్పారు. ముల్కనూరు డైరీ సహకారంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పశుపోషణపై అవగాహన కల్పిస్తా మన్నారు. డైరీ పరిధిలో 58 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఉన్నాయని, 70 ఏళ్లలోపు మహిళలు సభ్యత్వానికి అర్హులని తెలిపారు. డైరీ పనులు త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

## పగడాల పరామర్శ



**పరకాల, జనవరి 06, (ప్రజా జ్యోతి) :** పరకాల నియోజకవర్గం పరకాల పట్టణ విలీన గ్రామాలు రాజిపేట సీతారాంపురం గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, కుక్కల విజయ్, బూత్ అధ్యక్షులు ఉడత చిరంజీవి, తడక విక్రమ్, గుణగంటి రఘుపతి, అడప రామన్న, అడప వెంకన్న, హరీష్, జంగిలి రాజు, గోపరాజు, చున్నోజు రాజు, బండి రాజు, లక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారుల కాంప్లెక్స్ పూర్తి చేయాలి

**– బీఆర్ఎస్ నాయకుడు నక్క చిరంజీవి**




**పరకాల, జనవరి 06, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణంలో చిరు వ్యాపారుల కోసం నిర్మించిన కాంప్లెక్స్‌ను ఎందుకు పూర్తి చేయడం లేదో ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ పార్టీ పరకాల సీనియర్ నాయకులు నక్క చిరంజీవి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చొరవతో 2021లో రూ. 1.40 కోట్ల వ్యయంతో చిరు వ్యాపారుల భవనం నిర్మాణాన్ని ప్రారంభించగా, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ పరిసరాలు, వెల్లంపల్లి రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న దాదాపు 250 కుటుంబాలు భవనం పూర్తికాకపోవడంతో రోడ్డుపై వ్యాపారం చేయాల్సి వస్తోందని తెలిపారు. వెంటనే ప్రస్తుత ఎమ్మెల్యే, అధికారులు చొరవ తీసుకొని భవనం నిర్మాణాన్ని పూర్తి చేసి చిరు వ్యాపారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలకు జనని మహిళ సమైక్య ఎంపిక





**ఎల్కతుర్తి జనవరి 06 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన జనని మహిళ సమైక్య గ్రూప్ సభ్యులు నియోజకవర్గం జరగబోయే ముగ్గుల పోటీలకు ఎంపికగా నిలిచింది. గత కొన్ని సంవత్సరాలుగా మహిళ సమైక్య కార్యక్రమాల్లో ఈ గ్రూపు సభ్యులు తమ ప్రతిభను మరోసారి చాటుకునే అవకాశాన్ని దక్కించుకున్నారు. మండల స్థాయిలో వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో జననీ మహిళ సమైక్య గ్రూప్ సభ్యులు సాంప్రదాయ విలువలు ప్రతిబింబించే ఆకర్షణీయ ముగ్గులు వేసి న్యాయ నిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా తెలుగు సంస్కృతి వ్యవసాయం మహిళా సాధికారత, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించే ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. అలాగే మహిళల ఐక్యత క్రమశిక్షణ సమన్వయంతో కూడిన పనితీరు ఈ గ్రూపుకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. ఈ గ్రూపును నియోజకవర్గస్థాయి పోటీలకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా జనని మహిళ వివో మొహమ్మద్ అమీనా మాట్లాడుతూ, మాకు వచ్చిన ఈ అవకాశం మహిళల ప్రతిభకు గుర్తింపుగా భావిస్తూ నియోజకవర్గ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బొల్లెపోగు డాక్టర్ రమేష్ బాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ (బక్కి) హింగే హేమలత, భూసారి లావణ్య, నాంపల్లి శైలజ, రాణి, మహిళా సంఘాల ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతసాగర్‌లో విద్యుత్ సిబ్బంది ప్రజల బాట కార్యక్రమం




**హసన్‌పర్తి, జనవరి-06 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజల బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సడలిపోయిన తీగలు, అధిక లోడుతో ఉన్న మార్పిడి కేంద్రాలు, బావుల వద్ద తలెత్తుతున్న విద్యుత్ అంతరాయా లపై సిబ్బంది పరిశీలన చేపట్టి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కారోబార్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొని తమ సమస్యలను వివరించారు. విద్యుత్ శాఖకు చెందిన ఏఈ శిరీష్‌కుమార్, స్వామినాయక్, రవీందర్‌రాజు, మొగిలి శ్రీనివాస్, వాజీద్‌రాజు, కిషన్ తదితరులు పాల్గొని సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. గ్రామంలో నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

# విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**– వద్దేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**




**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 06, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ వద్దేపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఇంగ్లీష్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రాం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆంగ్ల, తెలుగు, హిందీ భాషలో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో ఆశించిన స్థాయిలో ప్రావీణ్యం చూపకపోవడంతో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆంగ్ల భాష బోధనను మరింత ప్రభావవంతంగా నిర్వహించాలని, విద్యార్థుల చదువు నైపుణ్యాలను మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులతో ఇంగ్లీషులోనే మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. భోజన పదార్థాలను తనిఖీ చేశారు. మెనూను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజు గౌడ్, ఎంఈఓ నెహ్రూ, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

**– ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**




**నడికూడ జనవరి 06, (ప్రజాజ్యోతి) :** మంగళవారం నడికూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. మండల కేంద్రంలో పరకాల ఇందిరా మహిళా డైరీకి సంబంధించి బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. నడికూడలో చేపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షమ శాఖ క్రీడల ప్రారంభం



**ఏటూర్ నాగారం జనవరి 06 ప్రజా జ్యోతి :** సమీకృత గిరిజన సంక్షమ శాఖ సంస్థ ఏటూరునాగారం వారి ఆధ్వర్యం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆరవ గిరిజన సంక్షమ శాఖ క్రీడలు స్థానిక కొమరం భీమ్ గ్రౌండ్ ఏటూర్ నాగారంలో జనవరి 7 నుండి 9 వరకు నిర్వహణ చేయడం జరుగుతుంది రాష్ట్రంలో 4 ఐటీడీఏ ల 6 జోన్ల నుండి సుమారు 1500 మంది క్రీడాకారుల వివిధ క్రీడా పోటీలలో పాల్గొంటున్నారు అండర్ 14 మరియు 17 ఏజ్ గ్రూప్ లలో బాలురు . బాలికల క్రీడాకారులకు పాల్గొంటారు, క్రీడలులో పాలగ్గొనే అధికారులకు క్రీడాకారులకు, స్పోర్ట్స్ ఆఫీసర్స్ కు వసతులు కల్పించడం జరుగుతుంది. కార్యక్రమం ప్రారంబోత్సం కోరకు గిరిజన సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా ధనసరి అనసూయ సీతక్క హాజరుకానున్నారు ములుగు జిల్లా కలెక్టర్ టీ దివాకర ఐఎస్ఐ , నోడల్ చైర్మెన్ గా ఉంటారు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి చిత్రా మిశ్రా ఐఎస్ఐ ఆదేశాల మేరకు డీ డీ లు, ఏ టీ డీ వో, స్పోర్ట్స్ ఆఫీసర్స్, పీడీ లు పీటీలు సహాయక ఉపాధ్యాయులు క్రీడలు నిర్వహణ చేయడం జరుగుతుంది ఈ సమావేశం లో డీడీ జనార్ధన్ హన్మకొండ డీడీ సృజన హన్మకొండ అర్బన్ డీడీ ప్రేమ కళా ఆర్డీఓలు, సెక్టోటియల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు సిబంధి హాజరయ్యారు

## అచేతన స్థితిలో ఉన్న వృద్ధుడికి వీల్‌చైర్, హాస్పిటల్ సదుపాయం



**వర్ధన్నపేట, జనవరి 6 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలంలోని కట్రీయాల గ్రామంలో అచేతన స్థితిలో ఉన్న వృద్ధుడు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన దుప్పల్లే కొమురయ్యకు మానవతా దృక్పథంతో హాస్పిటల్, వెల్‌చైర్ సదుపాయాలను అందజేశారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు, సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమం (సహృదయ సేవా ట్రస్ట్) నిర్వాహకులు యాకూబీ, చోటు ఆధ్వర్యంలో మంగళవారం సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, గ్రామ సర్పంచ్ రాయపురం రమ్య, ఉపసర్పంచ్ నాంపల్లి రవీందర్, వార్డ్ మెంబర్లు మహమ్మద్ రషీద్, చెవల్లా సమత, కొండ్రాతి సునీత, ఎల్లికట్టే రాజు, ఇటుకల శ్రీలత, సుల్తాన్ మాధవి, మండల మైనార్టీ నాయకుడు మహమ్మద్ అక్బర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తాటికాయల కుమార్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్న నిరుపేదలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.

## స్వయం సహాయక సభ్యులకు అక్షరజ్ఞానం అవసరం

**– నగర మేయర్ గుండు సుధారాణి**
**– అమ్మకు అక్షర మాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్**




**వరంగల్ సిటీ, జనవరి 06 (ప్రజాజ్యోతి) :** స్వయం సహాయక సభ్యులకు (ఎస్‌హెచ్‌జీ) అక్షరజ్ఞానం అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. మం గళవారం వరంగల్ జిల్లా వయోజన విద్యా శాఖ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉల్లాస్(అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‹అమ్మకు అక్షర మాల కార్యక్రమ నిర్వహణలో భాగంగా అక్షరాస్యత అమలుపై మెప్మా -సిఆర్పి లకు బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలోని మెప్మా సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 13 పట్టణ సమాఖ్యలు ఉన్నాయని ప్రతి సమాఖ్య నుండి 3 ఎంపిక చేసి సిఆర్పి లకు శిక్షణ అందజేసి వారి ద్వారా ఆయా ఎస్‌హెచ్‌జీ లలో ఉండే నిరక్షరాస్యులను గుర్తించి ప్రాథమిక విద్యా జ్ఞానం అందిం చడం జరుగుతుందని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పుస్తకాన్ని మేయర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పి.డి జోనా, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, జిల్లా వయోజన విద్య కో ఆర్డినేటర్ రమేష్ రెడ్డి, డి ఎం సి రజిత రాణి, టి ఎం.సి వెంకట్ రెడ్డి, సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– విద్యార్థులకు యూనిఫాంలు పంపిణి**



**రాయపర్తి జనవరి 6 ప్రజా జ్యోతి :** రాయపర్తి సర్పంచ్ సయేంద్ర బిక్షపతి వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ మరియు కొత్త రాయపర్తి అంగన్వాడీ సెంటర్లో జరిగిన వివిధ కార్యక్రమాలకు హాజరైన గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి.

ఈ సందర్భంగా వారు మాట్లాడతూ అంగన్వాడీ సెంటర్లలో పనిచేసే టీచర్స్ తమ వృత్తిపరంగా న్యాయం చేయాలి అని అదేవిధంగా సమయ పాలన తప్పనిసరిగా పాటించాలి మరియు బాలబాలికలకు మరియు గర్భిణీస్త్రీలకు అందించే పోషకా ఆహారాలు సక్రమంగా అందచేయాలి అని కోరారు. అనంతరంమండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనిలోనీ అంగన్వాడి సెంటర్ మరియు కొత్త రాయపర్తి అంగన్వాడి సెంటర్ ల లోనీ గర్భిణీస్త్రీలకు ప్రభుత్వం అందిస్తున్నా పోషక ఆహారం అయినటువంటి ఎగ్స్ ను గర్భిణీస్త్రీలకు అందచేయడం జరిగింది. అదే విధంగా అంగన్వాడీ పాఠశాల బాలబాలికలకు ప్రభుత్వంచేత పంపిణీ చేయబడిన యూనిఫామ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు పీరని రాజబాబు మరియు గారే యాకయ్య మరియు గారే కళ్యాణివిష్ణు అంగన్వాడి టీచర్స్ ఐత విజయరాణి మరియు ఐత కృష్ణవేణి తతీతరులు పాల్గొన్నారు.

## గణేష్ కుంట తండా సమస్యలను పరిష్కరించాలి


**– ఎంపి కడియం కావ్యను కలిసిన సర్పంచ్,ఉప సర్పంచ్**




**రాయపర్తి జనవరి 6 ప్రజా జ్యోతి :** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యను మంగళవారం మండలంలోని గణేష్ కుంట తండా గ్రామ నూతనముగ ఎన్నికైన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ మరియు తండా నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా తండా సమస్యల గురించి వారికి వివరించడం జరిగింది. ఎందుకుగా ఎంపీ కావ్య అనుకూలంగా స్పందించారు. గణేష్ కుంట తండాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తాం అన్నారుఈ కార్యక్రమంలోగణేష్ కుంట తండా సర్పంచ్ మునావత్ రఘు మరియు ఉప సర్పంచ్ మునావత్ ఈర భాస్కర్ రవి బాలాజీ రామ్మోహన్ మరియు యువ నాయకులు సోషల్ మీడియా అశోక్ నాయక్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఎస్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**– బోగెల్లి సంపత్ రావు**



**రాయపర్తి జనవరి 6 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో అనారోగ్యంతో కల్పగిరి ఉప్పలయ్య తండ్రి జలాలు మరణించగా మంగళవారం బోగెల్లి సంపత్ రావు (చైర్మన్) (బి.ఎస్.ఆర్.ఫౌండేషన్) ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి మేము ఉన్నాం అని భరోసా ఇచ్చి, ధైర్యం చెప్పి,25 కిలోల బియ్యం,5 కేజీల ఆయిల్ని ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బోగెల్లి సంపత్ రావు.రాయపర్తి మండల ప్రధాన కార్యదర్శి పూస మధు కొలన్ పల్లి మాజీ పాక్స్ చైర్మన్ కరీముల్ల సోమేశ్వర్ రావు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,రాయపర్తి మండల గౌడ సంఘం అధ్యక్షుడు పులి సోమయ్య గౌడ్, పూస వెంకటేశం, బషీర్, హుస్సేన్,ఉడుత గట్టుమల్లు జున్న కుమార్ రాచకొండ సోమయ్య కల్పగిరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముక్తాపూర్ మేధస్సుకు ప్రపంచ వేదిక

## ఆవిష్కర్త గోదాసు నర్సింహాకు ప్రపంచ గుర్తింపు

భూదాన్ పోచంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన యువ ఆవిష్కర్త గోదాసు నర్సింహా గ్రామీణ ప్రతిభను ప్రపంచ వేదికపై నిలిపారు. ఆయన రూపొందించిన గుర్రపు డెక్క ఆకు తొలగింపు యంత్రంకు అంతర్జాతీయ గుర్తింపు



లభించడంతో నర్సింహాకు అరుదైన గౌరవం దక్కింది. థయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జనవరి 5 నుంచి 9 వరకు నిర్వహించిన ప్రతిష్ఠాత్మక ఇన్నోవేటర్ డే కార్యక్రమానికి నర్సింహాకు ప్రత్యేక ఆహ్వానం అందింది. 36 దేశాల నుంచి వచ్చిన ఆవిష్కర్తలు, నిపుణులు, ప్రతినిధుల సమక్షంలో ఆయన తన ఆవిష్కరణను ప్రదర్శించనున్నారు.
మత్స్యకారుల చేపల పెంపకంలో గుర్రపు డెక్క వల్ల ఎదురయ్యే సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ఈ యంత్రాన్ని నర్సింహా రూపొందించారు. శ్రమను గణనీయంగా తగ్గించడంతో పాటు సమయాన్ని ఆదా చేసే విధంగా, తక్కువ ఖర్చుతో, సులభంగా ఉపయోగించగలిగేలా ఈ యంత్రం రూపొందించబడింది. దీంతో మత్స్యకారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. గ్రామీణ ప్రాంతం నుంచి వెలువడిన ఒక యువ ఆవిష్కర్త అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ముక్తాపూర్ గ్రామానికే కాదు, యాదాద్రి భువనగిరి జిల్లాకే గర్వకారణంగా నిలిచింది. నర్సింహా సాధించిన ఈ ఘనతతో గ్రామంలో సంబర వాతావరణం నెలకొనగా, గ్రామస్థులు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# కబడ్డీ లో సత్తా చాటిన బకాల్వాడి స్కూల్ బాలికల జట్టు

మిర్యాలగూడ, డిసెంబర్ 06,( ప్రజాజ్యోతి ): మన మిర్యాలగూడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీలలో బకాల్వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల జట్టు విజయం సాధించి సత్తా చాటారు. పదిహేను వేల




రూపాయల నగదు బహుమతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మన్యం శ్రీధర్ రెడ్డి నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి బాలికల జట్టును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎప్పటి నుండో, కబడ్డీ గ్రామీణ క్రీడా కొనసాగు తుందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ప్రో కబడ్డీ పేరిట అందరి ఆదరాభిమానాలు పొందుతుందన్నారు. ఎంతోమంది క్రీడాకారులను కబడ్డీ క్రీడ పట్ల ఆసక్తి పెంపొందిస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుండి బాలికలు చదువుతోపాటు క్రీడా పోటీలయందు పాల్గొని,విజయంసాధిస్తూ ఉన్నత స్థితిలో రాణించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామఉపాధ్యాయులు నామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పంగ సైదులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుస్థిర వ్యవసాయానికి సేంద్రియ విధానాలే ఆధారం

## శాస్త్రవేత్త డా, చంద్రకళ

గరిడేపల్లి,జనవరి 06,(ప్రజా జ్యోతి): సుస్థిర వ్యవసాయానికి సేంద్రియ విధానాలే ఆధారమని వ్యవసాయ కేంద్రం హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకళ అన్నారు. మంగళవారం



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి వై లో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రిసర్చ్ మేనేజ్మెంట్ రాజేంద్రనగర్ వారి ఆర్థిక సహాయంతో నిర్వహిస్తు న్న సేంద్రియ వ్యవసాయంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రియ పద్ధతుల్లో ఆహార ధాన్యాలు,కూరగాయలు, పండ్లు,పూలు,మిర్చి,పసుపు, సుగంధ ద్రవ్యాల పంటలను సాగు చేసే రైతులు మా వద్ద నుంచి సులభంగా సేంద్రియ ధ్రువీకరణ పొందవచ్చని సంబంధిత అధికారులు తెలిపారు. ఒక్క హెక్టార్‌కు ఏడాదికి ₹700 ఖర్చుతో సేంద్రియ ధృవీకరణ పొందవచ్చని, ఆహార ధాన్యాలు,కూరగాయలు, పూలు,సుగంధ ద్రవ్యాలకు 2 ఏళ్లు, బహువార్షిక పండ్ల తోటలకు 3 ఏళ్లు పడుతుందని ఈ కాలంలో కూడా ఉత్పత్తులను సేంద్రియంగానే విక్రయించవచ్చు అని అన్నారు. సేంద్రియ ధ్రువీకరణ సర్టిఫికెట్లను ప్రతి సంవత్సరం తప్పనిసరిగా రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. పంటలలో కషాయాలు,ద్రావణాల తయారీఉవినియోగం మరియు పంట మార్పిడి విధానంపై రైతులకు వివరించారు. ఇది నేలసారం,దిగు బడి పెరుగుదలకు ఉపయోగకరమ ని సుస్థిర వ్యవసాయం కేంద్రం హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ..వి. శాస్త్రవేత్తలు డి.నరేష్,ఏ.కిరణ్,50 మంది రైతులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పర్యవేక్షించాలి

## కలెక్టర్ బడుగు చంద్రశేఖర్.. ఎరువుల గోదాముల ఆకస్మిక తనిఖీ యాప్ పై రైతులతో ముఖాముఖి

మిర్యాలగూడ, జనవరి 06,( ప్రజాజ్యోతి ): యూరియా సరఫరా పంటల సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా అధికారులు నిరంతరంపర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో తుంగపహాడ్ లోని మార్క్ ఫెడ్ వేర్ హౌసింగ్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాం లో యూరియా నిల్వలు, సరఫరా, రవాణా, లారీల ఏర్పాటు, సమస్యలను మార్క్ ఫెడ్ అధికారుల ద్వారా అడిగి తెలుసు కున్నారు. అనంతరం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న ఎరువుల దుకాణంలో ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల సరఫరా ప్రక్రియను పరిశీ లించారు. ఎరువుల విక్రయాలు ఆన్ లైన్ లో ఏ విధంగా చేస్తున్నారో డీలర్, రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ ఏ మండలంలోని రైతులకు ఆ మండలంలోనే ఎరువులు సరఫరా చేయాలని, ఆన్లైన్లో స్టాక్ చూపించిన 10, 20 నిమిషాల్లోనే యూరియా స్టాక్ అయిపోతున్నదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ వారికి తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్ తో రబీ వ్యవసాయ ప్రణాళికపై సమీక్షించారు. ఈ రబి సీజన్ కు సంబంధించి జిల్లాలో 6,57,000 ఎకరాలు సాగు విస్తీర్ణం కానుందని, ప్రత్యేకించి రబీలో 74,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకు 35,000 మెట్రిక్ టన్నులు విక్రయించడం జరిగిందని,గోదాంలో 10,000 మెట్రిక్ టన్నులు నిల్వ ఉండగా, డీలర్ల వద్ద మరో 3,000 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని కలెక్టర్కు వివరించారు. ఎరువులకు



సంబంధించి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న ఎరువుల బుకింగ్ యాప్ పై కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం లో మిర్యాల గూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.శ్రవణ్ కుమార్, మార్క్ ఫెడ్ అధికారి వీరస్వామి, ఇంచార్జి మిర్యాలగూడ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డి.సైదా నాయక్ లు ఉన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

## పాఠశాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి: డి ఇ ఓ బిక్షపతి

మిర్యాలగూడ, జనవరి 06,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలం లోని ఈదులగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డ్లను పరిశీలించారు . విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలని, పాఠశాలను బలోపేతం చేయాలని,సమయపాలన పాటించాలనిఉపాధ్యాయులకు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులచే సంభాషించి పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్స్, మధ్యాహ్న భోజన వివరాలు, మౌలిక వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ ని మందలిస్తూ పాఠశాల ఆవరణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఆర్. మంగ్యా నాయక్ ఉన్నారు.



# భీమా రంగంలో 100% ఎఫ్‌డీఐ దేశానికే ప్రమాదం

## భీమా రంగంపై విదేశీ గుత్తాధిపత్యమా ఎస్.ఎస్. శ్రీనివాసరావు ధ్వజం

కోదాడ టౌన్, జనవరి 06 ( ప్రజా జ్యోతి): దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న భీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం అత్యంత




విచారకరమని ఆల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.ఎస్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం కోదాడలో ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల దేశీయ పొదుపు నిధులు విదేశీ కంపెనీల పరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, విదేశీ కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ వేయడం వల్ల దేశ భద్రతకు, సామాన్యుల పాలసీల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. సామాన్య ప్రజల నమ్మకానికి చిహ్నమైన భీమా రంగాన్ని లాభాపేక్ష కలిగిన విదేశీ సంస్థలకు అప్పగించడం వల్ల పాలసీదారుల ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పునరలోచన చేసి వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# పారిశుధ్య వారోత్సవాల్లో పాల్గొన్న ఎంపీడీవో చండీరాణి

గుండాల, జనవరి 06 (ప్రజా జ్యోతి): గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా





చేపడుతున్న పనులను గుండాల ఎంపీడీవో శ్రీమతి చండీరాణి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులతో పాటు నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్, ప్రైమరీ బెడ్స్ తయారీ పనులను ఆమె తనిఖీ చేశారు. పనులన్నీ నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ గ్రామ అభివృద్ధి పనులపై పలు సూచనలు చేస్తూ, ఎంపీడీవోకు వివరించారు. కార్యక్రమం ముగింపులో ఎంపీడీవో చండీరాణిని సర్పంచ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూల పెద్దిరాజు, పంచాయతీ కార్యదర్శి సోఫియా, టీఏ మచ్చగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆయిలయ్య, సిబ్బంది శ్రీను, మత్తిన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 06(ప్రజాజ్యోతి): అపూర్వ దివ్యాంగుల పాఠశాల కరస్పాండెంట్ డి.మదనాచారి ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కోర్టు చాంబర్ లో లీగల్ సర్వీస్ అథరిటీ జడ్జి పర్వీన్ కౌసర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగుల అందరితోపాటు సమానమేనని వైకల్యం శరీరానికి కానీ మేధస్సు కు కాదని నూతన సంవత్సరం లో అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా కర్నాటి సుధారాణి నియామకం

భూదాన్ పోచంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోతి) రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు పురపాలక కేంద్రానికి చెందిన కర్నాటి సుధారాణి బాలరాజును బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా నియమించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ సుధారాణికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకత్వానికి



కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

నడిగూడెం, జనవరి 6, ప్రజా జ్యోతి : స్థానిక నడిగూడెం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షమ బాలికల



పాఠశాలలో మంగళవారం పీ.ఎం శ్రీ పథకంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత పై సెమినార్ /అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వక్తగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్. షేక్ జాన్ పాషా ఆర్థిక అక్షరపై విద్యార్థినులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఆర్థిక అక్షరాస్యతలోని ద్రవ్య ఆవిర్భావం, పరిణామక్రమం, వివిధ దేశాల కరెన్సీలు,బడ్జెట్- పొదుపు,బ్యాంకింగ్,రుణ మరియు క్రెడిట్ నిర్వహణ, పెట్టుబడులు,పన్నులు మరియు భీమా,వివిధ సంస్థల భాగస్వామ్యం,మోసాల బారిన పడకుండా డిజిటల్ భద్రత మొదలగు విషయాల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఢిల్లీ వెళ్తున్న డప్పు కళాకారులకు సన్మానం

ఆలేరు జనవరి 6( ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామానికి చెందిన డప్పు కళాకారులు ఢిల్లీకి వెళ్తున్న క్రమంలో గ్రామ సర్పంచ్ కంతి మధు వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూడల శ్రీధర్, వార్డ్ మెంబర్లు దూడల సుమలత, బిక్షపతి ,బాలరాజు, సునీత , నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకు నాగరాజు, నాయకులు రాములు, రవి ఆంజనేయులు రాములు దశరథ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అంతర్జాతీయ సదస్సుకు గోవిందు కిరణ్ కి ఆహ్వానం

దేవరకొండ,జనవరి 06(ప్రజా జ్యోతి): హైదరాబాద్ బ్రాంచ్ నుండి గోవిందు కిరణ్‌కి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో జనవరి 9న మలేషియాలో జరగనున్న అంతర్జాతీయ సదస్సులో హాజరుకావడానికి ప్రత్యేక ఆహ్వానం లభించింది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో అత్యుత్తమ బిజినెస్ మరియు కస్టమర్ సర్వీస్‌లో ప్రతిభ చూపినందుకు ఆయనకు ఈ ప్రత్యేక అవకాశం లభించిందని సీనియర్ సేల్స్ మేనేజర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ గొప్ప కృతజ్ఞత లో,రీజినల్ మేనేజర్ యుగంధర్, బ్రాంచ్ అధికారులు,సిబ్బంది గోవిందు కిరణ్‌ని హృదయ పూర్వకంగా అభినందించారు. గోవిందు కిరణ్ ఈ అంతర్జాతీయ సదస్సులో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ను గర్వంగా ప్రతినిధిగా ప్రాతినిధ్యం వహించనున్నారు.



## లింగాపూర్ గ్రామంలో రేషన్ షాప్ ప్రారంభం చిరకాల కోరిక నెరవేరింది




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 6** ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామ పరిధిలోని ఉన్న లింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్తుల చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు గ్రామస్తుల చిరకాల కోరిక ఉన్న రేషన్ షాప్ మంగళవారం అధికారికంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హేమలత గోపి ఉ పసర్పంచ్ అఖిల ఎమ్మెల్యే భూపతిరెడ్డి చెరువుతో ఎమ్మార్వో వెంకట్రావు ఎంపీడీవో అనంతరావు పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొని గ్రామ ప్రజలకు నిత్యవసర సరుకులు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ రేషన్ షాపును ప్రారంభించామని నాయకులు తెలిపారు అంతకాలం దూర ప్రాంతాలకు వెళ్లి రేషన్ బియ్యం తీసుకోవాల్సి వచ్చేదని ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామస్తులకు ఇప్పుడు ఉపశమనం లభించిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి ప్రభుత్వం పేదల సంక్షమానికి పెద్దపీట వేస్తుందని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కట్టుబడి ఉందని అన్నారు గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారంలో సమన్యాయంతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఇమ్మడు గోపి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా మేము ముందుండి నడిపిస్తామని ఇమ్మడి గోపి అన్నారు వారి సమస్య మా సమస్యగా తీసుకొని వారికి సహకరిస్తూ ఉంటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్స్ తొగరి సాయిలు రాజు విడిసి మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రైతు భరోసా కోసం ఎదురుచూపులు





- యాసంగి సీజన్ సగం గడిచినా అందని పెట్టుబడి సాయం
- అప్పులు తెచ్చి సాగు చేస్తున్న రైతులు
- భరోసాపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

**సదాశివనగర్ జనవరి 6 (ప్రజాజ్యోతి)** యాసంగి (రబీ) సీజన్ సగం దాటుతున్నా రైతు భరోసా పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంతో రైతాంగం ఆందోళనకు గురవుతోంది. ప్రభుత్వం ఎప్పుడు రైతు భరోసా నిధులు విడుదల చేస్తుందో స్పష్టత ఇవ్వకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదురుచూపుల్లోనే ఉన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్ అద్దె, కూలీల ఖర్చులు పెరిగిపోవడంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు తెచ్చి సాగు పనులు కొనసాగిస్తున్నారు. బ్యాంకులు, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద నుంచి అధిక వడ్డీకి రుణాలు తీసుకుంటూ పెట్టుబడులు పెడుతున్నారు. రైతు భరోసా సాయం సమయానికి అందితే కొంతమేరైనా ఆర్థిక ఊరట లభించేదని రైతులు వాపోతున్నారు. పంటల సాగు కీలక దశకు చేరుకుంది. ఈ సమయంలో పెట్టుబడి సాయం లేకపోవడంతో పంటలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాగు మధ్యలో పెట్టుబడి కొరత ఏర్పడితే దిగుబడులు తగ్గే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. గతంలో ప్రతి సీజన్ ప్రారంభానికి ముందే రైతు భరోసా నిధులు జమయ్యేవని, ఇప్పుడు పరిస్థితి భిన్నంగా మారిందని రైతులు గుర్తుచేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రభుత్వం మౌనం పాటించడం బాధాకరమని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో రైతు సంఘాలు, రైతులు కలిసి ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా నిధుల విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఆలస్యం చేయకుండా పెట్టుబడి సాయం అందిస్తేనే యాసంగి సాగు సజావుగా సాగుతుందని, లేకపోతే రైతులు తీవ్ర ఆర్థిక సంక్షభంలో కూరుకుపోతారని హెచ్చరిస్తున్నారు. రైతు సంక్షమమే ప్రభుత్వ లక్ష్యమైతే, మాటలకే పరిమితం కాకుండా చర్యల్లో చూపాలని రైతాంగం కోరుతోంది. రైతు భరోసా అందుతుందా..? అనే ప్రశ్న రైతుల గుండెల్లో నలుగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిదులు విడుదల చేసి ఖాతాల్లో జమ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లాస్థాయి జూనియర్ బాలుర కోచింగ్ ప్రారంభించిన మండల అధ్యక్షుడు నవీన్





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 6** ఇందల్వాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ జూనియర్ బాలుర కోచింగ్ క్యాంప్ ప్రారంభమైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ రెడ్డి . పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు భూపతి రాజేశ్వర్ తెలియజేశారు. ఈ క్యాంపు ని ప్రారంభించిన జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘ అధ్యక్షులు గడ్డం శ్రవణ్ రెడ్డి గ్రామ సర్పంచ్ లోకాని గంగామణి గంగాధర్ మరియు ఉపసర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘ సెక్రటరీ శ్యామ్ ఉపాధ్యక్షులు నరేందర్. కృష్ణ పాల్గొని క్యాంపును ప్రారంభించారు. ఈ క్యాంపు మూడు రోజులు ఇక్కడ నిర్వహించుకుని ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 9. 10 .11. తేదీలలో ఆర్మూర్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో మన నిజాంబాద్ జిల్లా జట్టు తరఫున పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తిరుపతి. గోపి. వార్డ్ మెంబర్ దాసు మరియు గ్రామస్తులు సత్యనారాయణ. శ్రీనివాస్. చందు. తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

- యువత రక్త దానానికి ముందుకు రావాలి
- సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 6. (ప్రజాజ్యోతి)** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ల సంయుక్త ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్లను సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి ఆవిష్కరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ యువత రక్త దానానికి ముందుకు రావాలని తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని దానికోసం నిర్వహిస్తున్న ఈ శిబిరానికి ఎక్కువ సంఖ్యలో రక్తదాతలు రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఇప్పటికీ రక్తదానం పట్ల అపోహలు ఉన్నాయని రక్త దానం చేసే వారికి ఎన్నో వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వివిధ సర్వేలు తెలియజేశాయని ఈ విషయాన్ని అవగాహన చేసుకుని రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,జూనియర్ అసిస్టెంట్ సమీవుల్లా ఖాన్ లు పాల్గొనడం జరిగింది.

## లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలి




**సదాశివనగర్ జనవరి 6 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాల నిర్మాణంపై సర్పంచ్ లావణ్యఉరమేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన నిర్మించుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణంలో భాగంగా ఇప్పటికే పలువురు లబ్ధిదారుల ఇళ్లకు సంబంధించిన రూఫ్ లెవెల్ను అధికారులు క్యాప్చర్ చేయడం జరిగింది. మిగిలిన లబ్ధిదారులు కూడా అవసరమైన పనులను పూర్తి చేసి వెంటనే రూఫ్ లెవెల్ క్యాప్చర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ తెలిపారు. ఇళ్ల నిర్మాణం పూర్తయితే ప్రభుత్వం నుంచి వచ్చే తదుపరి ఆర్థిక సహాయం సకాలంలో అందుతుందని, అందువల్ల లబ్ధిదారులు నిర్లక్ష్యం చేయకుండా పనులు కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ పాలకవర్గసభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్‌నగర్‌లో విద్యుత్ వారి ప్రజా బాట కార్యక్రమం



**నిజామాబాద్ రూరల్: జనవరి, 6 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో మంగళవారం విద్యుత్ వారు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ శివకుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ రామ్‌మోహన్, లైన్‌మాన్ జీవన్ పాల్గొని గ్రామస్తుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అలాగే గ్రామ సర్పంచ్ జిల్లా మల్లేష్ యాదవ్, ఉపసర్పంచ్ రావుట్ల రమేష్‌తో పాటు వార్డు సభ్యులు కార్యక్రమంలో పాల్గొని అధికారులతో కలిసి ప్రజల సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా, వీధి దీపాలు, లో వోల్టేజ్ సమస్యలపై గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని ట్రాన్స్‌కో అధికారులు హామీ ఇచ్చారు. ప్రజా బాట కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలోనే సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు చూపడం అభినందనీయమని ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతున్నాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

## విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యన్ని ఎంచుకోవాలి



**బాన్సువాడ/బీర్కూర్ ఆర్ సి జనవరి 06 (ప్రజా జ్యోతి)** లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూరు ఆధ్వర్యంలో కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 6, 7 ,8 తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ,cపోషకాహారం విలువలు, ఆహారం వృధా వల్ల కలిగే నష్టాలుc అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండవ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యన్ని పెట్టుకుని ఆ లక్ష్యం నెరవేరే వరకు కష్టపడి కృషి చేయవలసిఉంటుందని తెలియజేయడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కుర్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ ప్రెసిడెంట్ సీతాలే రమేష్ ,జోనల్ ఇన్చార్జ్ కొత్తూరు సంతోష్ కుమార్ , లయన్స్ సభ్యులు రషీద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లత , ఉపాధ్యాయులు నాగరాజు, నరేంద్ర ప్రసాద్ , వెంకటేష్ , హాజీ , బాలరాజు పాల్గొనడం జరిగింది

### గ్రామపంచాయతీలో విద్యుత్ శాఖ సమస్యలపై సమావేశం



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 6. (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన లో భాగంగా మంగళవారం గజ్యా నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధి లో గల విద్యుత్ సమస్యలను వార్డుల వారిగా కరెంట్ పోల్స్, లూప్ లైన్స్, లో ఓల్టేజ్, కండటర్ గురుంచి గ్రామ పంచాయతీ లో సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్ అధ్యక్షతన గ్రామ ప్రజలతో చర్చించారు. అనంతరం విద్యుత్ శాఖ కాలండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బిక్షపతి, విధ్యుత్ అధికారులు డి ఇ శ్రీనివాస్ ఎ ఈ తిరుపతి రెడ్డి, విధ్యుత్ సిబ్బంది,పాలక వర్గం తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుర్దుల్‌పేట్‌లో విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమం




**నిజామాబాద్ రూరల్ జనవరి 6 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కుర్దుల్‌పేట్ గ్రామంలో మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాన్స్కో ఏఈ చంద్రశేఖర్ హాజరై గ్రామస్తుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధానంగా ఎదురవుతున్న విద్యుత్ సరఫరాలో వోల్టేజ్ సమస్యపై గ్రామస్తులు ఏఈ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన చంద్రశేఖర్, వోల్టేజ్ సమస్యను త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని, అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ట్రాన్స్కో అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాండ్ల నవనీత, ఉప సర్పంచ్ గాండ్ల సతీష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజాబాట కార్యక్రమం ద్వారా తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు అవకాశం లభించిందని గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## పోడు భూముల సమస్యల కొరకు జరిగే సదస్సును విజయవంతం చేయాలి



**సదాశివనగర్ జనవరి 6 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలో గురువారం జరిగే పోడు భూముల సమస్యల కొరకు జరిగే సదస్సును విజయవంతం చేయాలనీ కామారెడ్డి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్ తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాంధారి మండల కేంద్రంలో మారుతి కళ్యాణ వేదికలో నిర్వహించే కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కోదండ రెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరు కావడం జరుగుతుందని అన్నారు. కావున జిల్లాలోని అన్ని మండలాల బంజారా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా డివిజన్ అధ్యక్షులు శ్రవణ్ నాయక్,జిల్లా యూత్ అధ్యక్షులు శంకర్ నాయక్, మండల అధ్యక్షులు శంకర్ నాయక్, మోతిరం నాయక్,రాములు నాయక్, దేవునాయక్, రాంచందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, నరేందర్, ఆయా మండలాల బంజారా నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 6** బీబీపేట మండల కేంద్రంలో సోమవారం రోజున వాసవి క్లబ్ లో క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షులు గా మురికి శ్రీనివాస్, కార్యదర్శి గా రెడ్డిశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా జోర్రిగల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మురికి శ్రీనివాస్ మాట్లాడుతూ నేను మన వాసవి క్లబ్ ను అభివృద్ధి పథం లో నడిపించి మన వాసవి క్లబ్ సభ్యులకు మంచి పేరు తెస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మురికి శ్రీనివాస్, కార్యదర్శి రెడ్డిశెట్టి శ్రీనివాస్,కోశాధికారి జోర్రిగల శ్రీనివాస్, ఇల్లెందుల ఆంజనేయులు, ఉప్పల సాయికుమార్, మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మద్దేల భాగయ్య

**సదాశివనగర్ జనవరి 6 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ని కలిసిన ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ ఎలక్షన్లలో గెలిచిన దళిత సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్ లను సన్మానించే కార్యక్రమం కొరకు ప్రస్తావించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పట్ల ఎమ్మెల్యే ఆరా తీయడంతో గ్రామాల్లో పార్టీకి సంబంధం లేకుండా ఏ పార్టీ అయినా సరే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందాయని నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా ఇంకా చాలామంది పేదవారు ఉన్నారు వాళ్లకు కూడా ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. గతంలో మంజూర అయ్యి కట్టని వాళ్ళ స్థానంలో అయినా ఆయా గ్రామాలలో అర్హులకు అవకాశం ఇచ్చేలా చూడాలని కోరారు.



## రిపోర్టర్ల సేవలు సమాజా అభివృద్ధికి అవసరం శాశ్వత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

– రిపోర్టర్ రాములు కుటుంబానికి పరామర్శ గుఱ్ఱపు మచ్చేందర్



**నారాయణఖేడ్ జనవరి 6 (ప్రజా జ్యోతి)** నిస్వార్థంగా రిపోర్టర్లు సమాజా అభివృద్ధి కోసం సేవలందిస్తున్నారని , రిపోర్టర్ల ఆర్థిక స్థితిగతులపై శాశ్వత సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు తన కృషి ఉంటుందని జి యం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ తెలిపారు.సోమవారం సాయంత్రం నారాయణఖేడ్ పట్టణం లోని రిపోర్టర్ రాములు నివాసనికివెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయాన్ని తెలుసుకొని ఆరోగ్యం గురుంచి అడిగి తెలుసుకున్నారు. రిపోర్టర్లు విధి నిర్వహణలో, రోడ్డు ప్రయాణంలో జాగ్రత్త ఉండాలని, ప్రజాసమస్యలు ప్రభుత్వం దృష్టికి, ప్రతిపక్షల దృష్టికి తెచ్చి ప్రజలకు మేలు చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. సమాజ హితం కోసం నిస్వార్థంగా సేవలు చేస్తున్న రిపోర్టర్ల కుటుంబాలకు తానెప్పుడు అండగా ఉంటానని, ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు. రిపోర్టర్లకు జిఎంఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించేందుకు అండగా ఉంటుందని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ 8వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తుకారాం, 4వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షలు శ్రీకాంత్,శ్రీనివాస్,అభి పవర్, ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు కార్తీక్,రాజు,విష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 2,00,000/- రూపాయల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, జనవరి 06( ప్రజా జ్యోతి న్యూస్)** ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జహీరాబాద్ పట్టణం శ్రీ రామ్ నగర్ కాలనీ కి చెందిన మడపతి స్వరూప కి అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,00,000/- (రెండు లక్షల రూపాయల) ఎల్ ఓ సి మంజూరు చేయించి, మంగళవారం ఎమ్మెల్యే గా క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారు రాలుకు అందజేసిన జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ఢ వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి పట్టణ అధ్యక్షలు మొహియుద్దీన్, సీనియర్ నాయకులు ప్రభు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షలు శివప్ప,హౌసింగ్ బోర్డు వార్డ్ అధ్యక్షలు వెంకటేశం, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జన నెత్రి పద్మక్కకు జన్మదిన శుభాకాంక్షలు

– ఘనంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన మెదక్ పట్టణ బిఆర్ఎస్ నేతలు







**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 06 :** మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాదులోని కొంపల్లికి నివాసానికి మెదక్ పట్టణ బిఆర్ఎస్ శ్రేణులు చేరుకొని కేకులు కట్ చేసి తినిపించి పద్మదేవేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చలు ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు జయరాజ్, కిషోర్ ఆర్కే శ్రీనివాస్, మాయ. మల్లేశం,జెల్ల గాయత్రి,సోహెల్, పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి, జుబెర్ అహ్మద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సర్పంచ్‌కు సన్మానం



**రాయికోడ్ జనవరి 6 (ప్రజా జ్యోతి )** మండల కేంద్ర పరిధిలో గల ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ మానయ్య, ఉపాధ్యాయ బృందం మంగళవారం స్థానిక సర్పంచ్ రాధా తుకారం, ఉప సర్పంచ్ శివకుమార్ మరియు వార్డ్ నెంబర్లకు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో గల సమస్యలు మరియు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సంగమేశ్వర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## 16 నెలల జీతాలు లేకున్నా విధులు ఎలా నిర్వహించాలి

– పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని ఎంపీడీఓకు వినతిపత్రం అందించిన సీఐటీయూ నాయకుడు కార్మికులు



**నారాయణఖేడ్ జనవరి 6 ( ప్రజా జ్యోతి)** 16 నెలలుగా పెండింగ్లో ఉన్న జితాలు చెల్లించాలని నారాయణఖేడ్ ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి యన్ రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలం సంజీవరావు పేట్ లో 16 నెలల క్రితం గ్రామంలోని ఒక బావిలో కుక్క చనిపోవడంతో బావి నీలు వాడడం తో ప్రజలకు వాటర్ పాయిజన్ కావడం జరిగింది దీంతో జిల్లా జాయింట్ కలెక్టర్ మండల అధికారులు గ్రామాన్ని సందర్శించడం గ్రామ పెద్ద వాళ్లను ఎందుకు ఇలా జరిగిందని అడిగితే గ్రామపంచాయతీ కార్మికులు సరిపోవడంలేదని తెలియజేయడంతో మరో ముగ్గురికి వర్కర్ గా తీసుకోవడం జరిగిందని, కానీ ఇప్పటివరకు కొత్తగా ముగ్గురికి తీసుకున్న వర్కలకు 16 నెలలుగా జీతాలు రాక కుటుంబలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయం గతంలో సెక్రటరి కి విన్నవించిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మరి వాళ్ళ కుటుంబాలు ఏం తిని బ్రతకాలని ఇదే పని మీద ఆధారపడి జీవిస్తున్నారని, గత 16 నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి పి కర్మికులు పాల్గొన్నారు.

## పొగ పీల్చకు.. ఊపిరితిత్తులు చెడగొట్టుకోకు.. తాగే వారి దగ్గర కూర్చోకు.. ప్రాణాలమీదికి తెచ్చుకోకు





– హెటల్, బస్టాండ్, జనం గ్రూపులు గుంపులుగా ఉన్న ప్రదేశం లో భారీగా సిగరెట్ స్మోకింగ్.

– ఖగపతి అమృతము తేగా – భగ భగ మని పొంగి చుక్క భూమిని రాలెన్

**నారాయణఖేడ్ జనవరి 6 ( ప్రజా జ్యోతి)** పొగచెట్టై జన్మించెను పొగ తాగని వాడు దున్నపోతై పుట్టున్ అని గురజాడ రచించిన ప్రసిద్ధ నాటకం కన్యాశుల్కంలో గిరీశం అంటారు.

పొగ తాగకపోతే దున్నపోతుగా పుడతామో లేదో తెలియదు కానీ, పొగతాగితే ఆరోగ్యం దెబ్బతినడం మాత్రం ఖాయమని నివేదికలు, అధ్యయనాలు చెబుతున్నాయి. పొగ పీల్చడం వలన ఊపిరితిత్తులు మసిబొగ్గులా మారి ప్రాణాలకు ప్రమాదమనే హెచ్చరికలను పెడచెవిన పెట్టొద్దని పలు నివేదికలు హెచ్చరిస్తున్నాయి. అయన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణ పరిధిలో హెటల్, దుకాణాలలో, బస్టాండ్ వద్ద జనం గుంపులు ఉన్నచోట విచ్చలవిడిగా సిగరెట్ తాగుతూన్నారు. కనీసం అధికారులు సిగరెట్ తాగడం నేరమని ఏ హెటల్లోనైనా బహిరంగ ప్రదేశాల్లోనైనా తాగరాదు అని సమాచారాన్ని ప్రజలకు తెలియజేయడంలో విఫలమయ్యారనే చెప్పవచ్చు. ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో తాగారాదని సూచనలు కానీ ఆ హెటల్లో బోర్డులు గాని పెట్టాలని సిగరెట్ పొగను పీలుస్తున్న ప్రజలు వాపోతున్నారు.

**సిగరెట్ తాగే వారి కంటే పిలిచే వారికే రోగం ఎక్కువ..**

ధూమపానం ఇచ్చే కొద్ది క్షణాల మత్తు కోసం దానికి బానిసలై తమ ఆరోగ్యాన్నే కాదు, పక్క వారి ఆరోగ్యానికి ఎసరు పెడుతున్నారు ఎంతోమంది. ఒకరు ధూమపానం చేస్తుంటే పక్కనే ఉన్నా చాలా మంది ఆ పొగను పీల్చుతుంటారు. ఇలా పీల్చేవారిని పాసివ్ స్మోకర్స్ లేదా సెకండ్ హ్యాండ్ స్మోకర్స్ అంటారు. సెకండ్ హ్యాండ్ స్మోకింగ్ ఎంత ప్రమాదమో తెలుసా? ఆ పొగలో 7000 రసాయనాలు ఉంటాయి. అందులో కొన్ని వందల రసాయనాలు చాలా విషపూరితమైనవి. ఓ 70 రసాయనాలు క్యాన్సర్ కు కారణమవుతాయి. సిగరెట్ కాలుతున్నప్పుడు వచ్చే పొగ, సిగరెట్ తాగిన వ్యక్తి వదులుతున్న పొగ, ఈ రెండింటి మిశ్రమ పొగను పాసివ్ స్మోకర్లు పీలుస్తారు. ఇది ఇంకా విషపూరితం.

**తాగేవారికంటే పీల్చేవారికి ముప్పెక్కువ**

పొగతాగేవారికంటే ఆ పొగబారినపడివారే అధికంగా క్యాన్సర్ ముప్పును ఎదుర్కొంటున్నారు. మొత్తం కేసులలో 20 నుంచి 25శాతం దాకా అసలెప్పుడు పొగతాగనివారివే ఉంటున్నాయి. వీటిల్లో ఎక్కువమంది మహిళలే ఉన్నారు. 2003లో ప్రపంచ ఆరోగ్య సదస్సులో జరిగిన అంతర్జాతీయ ఒప్పందం 2005 నుంచి అన్నిదేశాలలోనూ నాలుగు ముఖ్యమైన విషయాలు అమల్లోకి వచ్చాయి. బహిరంగ ప్రదేశాలు, ప్రయాణాలు, పనిప్రదేశాలలో పొగతాగడాన్ని నిషేధించి, సిగరెట్ల కంపు, పొగలేని వాతావరణాన్ని సృష్టించడం. పొగతాగడం వలన కలిగే నష్టాలను సిగరెట్ ప్యాట్లపై హెచ్చరిక రూపంలో పెద్దగా బొమ్మలతో ముద్రించడంపొగాకు ఉత్పత్తుల ప్రచారం, ప్రమోషన్లు, స్పాన్సర్‌షిప్‌లపై నిషేధం విధించడం. పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్ను విధించడం ద్వారా వాటి ధరలు పెంచడంప్రస్తుతం ఈ ఒప్పందంపై 180 దేశాలు సంతకలు చేసాయి.

**,,చాయ్ తాగుతూ సిగరెట్ తాగుతున్నారా.**

సిగరెట్ తాగడం అనేది ఆరోగ్యానికి ఎంతో హానికరం అనేది మనందరికీ తెలిసిన వాస్తవమే. అయితే చాలామంది సిగరెట్ తాగుతూ చాయ్ కూడా తాగుతూ ఉంటారు. ఈ రెండింటిని కలిపి తాగడం వల్ల కలిగే ప్రమాదాలు గురించి చాలా మందికి తెలియదు. కానీ, ఈ అలవాటు అంత సురక్షతమైనది కాదు. సిగరెట్ మరియు టీ రెండూ కలిసి మన ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది: సిగరెట్ మరియు టీ రెండూ కలిసి క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. సిగరెట్‌లో ఉండే రసాయనాలు ఊపిరితిత్తుల కణాలను దెబ్బతీస్తాయి. టీలో ఉండే కొన్ని రసాయనాలు సిగరెట్‌లోని హానికరమైన రసాయనాల ప్రభావాన్ని మరింత పెంచుతాయి. ముఖ్యంగా, గొంతు, నోరు, ఆహారవాహిక మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. జీర్ణక్రియ సమస్యలు: టీలో ఉండే ఫిన్ కడుపులో ఆమ్లాన్ని పెంచుతుంది.

**ధూమపానం చేసేవారికి ఒక విజ్ఞప్తి..**

మీ ఆరోగ్యాన్ని ఎలాగూ చెడగొట్టుకుంటున్నారు. పక్కవాళ్లకి కూడా అనారోగ్యాలు తెచ్చిపెట్టద్దు. వీలైతే ధూమపానం మానేయండి. మానేయలేకపోతే మీవల్ల పక్కవారికి సమస్య కాకుండా ఎవరూ లేని ప్రదేశంలో కాల్చండి.

# మెదక్ అభివృద్ధియే ఎమ్మెల్యే విజన్

- ఎమ్మెల్యే విజ్ఞప్తికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన
- మున్సిపాలిటీకి రూ 84.24 కోట్ల రిలీజ్ చేసిన సీఎం
- రెండు మూడు రోజుల్లో జీవో రిలీజ్
- గత పాలకులు అభివృద్ధి పేరిట కాగితాలే ఇచ్చారు
- మెదక్ రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషిచేస్తున్నారు
- మెదక్‌ను ఏడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- మెదక్ ను సుందర నందన వనంగా తీర్చిడిద్దడమే ఎమ్మెల్యే సంకల్పం
- సీఎం రేవంత్, ఎమ్మెల్యే రోహిత్ రావులకు కృతజ్ఞతలు
- స్పష్టం చేసిన కాంగ్రెస్ నేతలు



**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 06:** మెదక్ నియోజకవర్గ అభివృద్ధియే ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు విజన్ అని,ఎమ్మెల్యే కృషి తో మెదక్ పట్టణాన్ని సుందరనందన వనంగా తీర్చిదిద్దుతామని మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షలు మందుగుల గంగాధర్ తెలిపారు. మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో వారు మాట్లాడారు. యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసి మెదక్ అభివృద్ధి కి నిధులు కోరారని, సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి రూ 84.24కోట్లు రిలీజ్ చేశారని, రెండు మూడు రోజుల్లో జీవో వస్తుందని త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తామ న్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారు గత సర్కార్ అప్పులు చేసినప్ప టికి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుళ్తున్నారని తెలిపారు.మెదక్ ను సుందర నందన వనంగా తీర్చిడిద్దడమే ఎమ్మెల్యే సంకల్పమన్నారు.మెదక్ అభివృద్ధి విషయంలో లో ఏలాంటి రాజీలేదన్నారు గత పాలకులు పిట్లం చెరువు ను మినీ ట్యాంక్ బండ్ చేస్తామని చెప్పి ఎక్కడిపను లు అక్కడే ఆపేసి వెళ్లిపోయారని విమర్శించా రు.పట్టణంలో కల్వర్టులు నిర్మించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమాయ్యారన్నా రు. అభివృద్ధి పేరిట గత సర్కార్ కాగితాలు మాత్రమే రిలీజ్ చేసిందని, తాము మాటల్లో కాదు చేతల్లో పనులు చేసి చూపిస్తున్నామ న్నారు.సీఎం మంజూరు చేసిన రూ 84.24 కోట్లు తోప్రతి వార్డులో రూ 2 కోట్ల తో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు.సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి లకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా అప్పగించినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ తెలంగాణ ను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారన్నారు.గత పదేండ్ల లో పాలించిన పాలకులు మెదక్ అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మెదక్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. మెదక్ రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి కి పెద్ద మొత్తంలో నిధులు తీసుకు రావడంలో ఎమ్మెల్యే సఫలికృతులయ్యారని కొనియాడారు.కొత్తగా మెదక్ లో మున్సిపల్ షాపింగ్ కాశీప్లెక్స్ ను నిర్మిస్తామన్నా రు. మెదక్ పట్టణానికి ఎన్ని నిదులైన ఇవ్వడానికి సీఎం సిద్ధంగా ఉన్నారని,ఎమ్మెల్యే నిధుల కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.మెదక్ లో రెండు కేబుల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.వ్యాపార రంగాన్ని ఎంకరేజ్ చేస్తున్నామని, తద్వారా మెదక్ లో షాపింగ్ మాల్స్ వెలుస్తున్నాయన్నారు. మెదక్ ను ఏడ్యూకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు కంకణబద్దులై ఉన్నారని తెలిపారు. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ వచ్చాయాంటే ఎమ్మెల్యే కృషి ఉందన్నారు.ఇంకా ఎన్నో షాపింగ్ మాల్స్ వచ్చేందుకు రెడీగా ఉన్నాయన్నారు. రూ 33కోట్లతో చర్చిలో అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని, రూ 50 కోట్లతో పట్టణంలోని ఆయా వార్డుల్లో పనులు జరుగుతున్నాయన్నారు.ఏడుపాయాల్లో ను అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. మున్సిపల్ ఏర్పాటు నుంచి ఇంత పెద్ద నిధులు రావడం మొదటి సారి అని తెలిపారు. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరి ఆంజనేయులు, ముత్యం గౌడ్,బొజ్జ పవన్ తాహేర్ ఆలీ, గాడి రమేష్, దయా సాగర్, నితీష్, ఉమర్,దేవులా, ప్రవీణ్, నాగరాజు,అమిర్, బాలరాజ్ యాదవ్, స్వరూప, చింతల శ్రీను, ముజాంబిల్, మైసన్ తదితరులు ఉన్నారు.


## ఇందూరులో వన్‌డే వర్క్‌షాప్



**సిద్దిపేట అర్బన్ , జనవరి 6,(ప్రజాజ్యోతి) :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై బీటెక్ విద్యార్థులు పట్టు సాధిస్తేనే భవిష్యత్తు ఉంటుందని ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.వి.పి. రాజు అన్నారు. బీటెక్ విద్యార్థుల కోసం వన్‌డే వర్క్‌షాప్‌గా ఎంపవరింగ్ ఇండియాస్ యూత్ ఫర్ ఏ డిజిటల్ ఫ్యూచర్ ప్రోగ్రామ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ డిజిటల్ ఫ్యూచర్ ప్రోగ్రామ్‌పై అవగాహన విద్యార్థుల కెరియర్ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా మిస్టర్ శ్రీనివాస్ గౌడ్ హాజరై, విద్యార్థులకు డిజిటల్ నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. నాస్కం , ఐబీఎం స్కిల్స్ బిల్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, అడ్వాన్స్ ప్రోగ్రామింగ్ అంశాలపై శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ అడ్వైజర్ విట్టల్ దాస్,ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్ రావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బెనర్జీ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పరశురాములు ,పి.ఆర్.ఓ బొడ్డు రఘు ,నూరుద్దీన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**కొండపాక డిసెంబర్ 6( ప్రజా జ్యోతి):-** అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కుక్కునూరు పల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన చెక్కులను రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, గ్రామ సర్పంచ్ శిల్ప నరసింహులు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరబోయిన నాగమణికి రూ.45 వేల చెక్కు, నాగపురి లక్ష్మికి రూ.25 వేల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గట్టు చంద్రం, దేవి నర్సింలు, కళా కరుణాకర్, వంకని రాజు, నాయకులు రాచకొండ బిక్షపతి, ఎండి మైనుద్దీన్, అన్యమైన నర్సింలు, కంకణాల బిక్షపతి, కంకణాల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## అతివేగం ప్రమాదాలకు కారణం



**సిద్దిపేట, జనవరి 6,(ప్రజాజ్యోతి) :** అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని, వేగ నియంత్రణ పాటించాలని ట్రాఫిక్ సీఐ . ప్రవీణ్ కుమార్ అన్నారు. సిపి ఆదేశాల మేరకు రోడ్ సురక్ష అభియాన్,రహదారి భద్రత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిద్దిపేట పట్టణంలోని ప్రధాన కూడలి విక్టరీ చౌరస్తా ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ సిబ్బంది , మున్సిపల్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆగిన వాహనదారులకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ రహదారి భద్రతకు సంబంధించిన ముఖ్యమైన సూచనలు చేశారు.వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ చేయాలంటే చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతాయని పేర్కొంటూ వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు విజయ భాస్కర్, గోపాల్ రెడ్డి, ఉమేష్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి, కానిస్టేబుళ్లు అఖిల్, ప్రవీణ్ ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాన్ కాలనీ ఓటరు జాబితాలో గందరగోళం...






- ఓటర్లను సరైన వార్డులో చేర్చాలంటూ విజ్ఞప్తి
- వార్డు సరిహద్దులు ఉన్నా ఇతర వార్డుల్లోకి ఓటర్ల చేర్పు
- మునిసిపల్ కమిషనర్‌కు ఖాన్ కాలనీ వాసుల వినతి

**పరిగి, జనవరి 06 (ప్రజాజ్యోతి) :** పరిగి మునిసిపాలిటీ పరిధిలోని ఖాన్ కాలనీకి చెందిన ఓటర్లను సరైన వార్డు కింద చేర్చకుండా ఇతర వార్డుల్లో తప్పుగా నమోదు చేయడం వల్ల తీవ్ర గందరగోళం నెలకొందని ఖాన్ కాలనీ నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వార్డు 13 వవార్డు కు సంబంధించిన ఓటరు జాబితా సవరణ కోరుతూ మునిసిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల మునిసిపాలిటీ ప్రదర్శించిన వార్డు వారీగా ఓటరు జాబితాను పరిశీలించగా, ఖాన్ కాలనీలో నివసిస్తున్న అనేక మంది ఓటర్లు తమ హక్కుదారు వార్డు అయిన 13 వ వార్డు లో కాకుండా ఇతర వార్డుల్లో నమోదు అయి ఉన్నట్టు గుర్తించినట్లు వారు తెలిపారు. దీని వల్ల ఓటర్లకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. మునిసిపాలిటీ అధికారికంగా నిర్ధారించిన వార్డు సరిహద్దుల ప్రకారం ఖాన్ కాలనీ పూర్తిగా 13వ వార్డు పరిధిలోనే ఉందని, అయినప్పటికీ ఓటరు జాబితాలో జరిగిన ఈ పొరపాటును తక్షణమే సరిదిద్దాలని వారు డిమాండ్ చేశారు. ఖాన్ కాలనీకి చెందిన అన్ని నిజమైన నివాసితుల ఓట్లను 13 వ వార్డు లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతికి మద్దతుగా 170 మంది ఓటర్ల సంతకాల కాపీతో పాటు చిరునామా రుజువులు, అవసరమైన పత్రాలను మునిసిపల్ కార్యాలయానికి సమర్పించారు. అధికారులు స్పందించి తక్షణమే ఓటరు జాబితా సవరణ చేపట్టాలని ఖాన్ కాలనీ వాసులు కోరుతున్నారు.

13వ వార్డులో 500 ఓట్లకు పైగా ఇతర వార్డుకు మారడం వెనుక రాజకీయ దురుద్దేశమా...?

ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధ మవుతున్న ఆశావహులు తమ అభ్యర్థులను సిద్ధం చేసుకునే క్రమంలో ఓటర్ల జాబితాపై అనుమానాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రక్రియ లో భారీగా అవకతవకలున్నాయని ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయి. పరిగి మున్సిపల్ పరిధిలో 13వ వార్డులో 500 ఓట్లకు పైగా ఇతర వార్డుకు మారడం వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని తమకు వ్యతిరేకంగా పడే ఓట్లను కావాలనే ఇతర వార్డులకు మళ్లించారని ప్రత్యర్థి వర్గాలతో పాటు స్థానిక ఓటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఓటర్ల అవకతవకలపై లోతైన విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని బాధితులు పేర్కొంటున్నారు.

# కొత్తపల్లి విద్యార్థికి వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో అవార్డు అందుకున్న సాయి అభిలాష్








- కొత్తపల్లి విద్యార్థి విన్డ్ అండ్ సోలార్ బెస్ట్ ప్యాడ్ హార్వెస్టర్ తయారీ
- జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి సాయి అభిలాష్
- కామారెడ్డిలో జరగబోయే సైన్స్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయిలో సాయి అభిలాష్ గైడ్ టీచర్ జి రవికుమార్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 06 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలో కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి సైన్స్ ప్రాజెక్ట్ జిల్లాస్థాయిలో పాల్గొనడం జరిగింది.విద్యార్థి సాయి అభిలాష్ పరిగి లో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ప్రాజెక్టులో వికారాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదగా అవార్డు అందుకోవడం జరిగింది.విన్డ్ అండ్ సోలార్ బేస్ట్ ప్యాడి హార్వెస్టర్‌అనే ప్రాజెక్టు జెడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి చౌడాపూర్ మండల్ వికారాబాద్ జిల్లా రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది ఈ సైన్స్ ప్రాజెక్ట్ ఈ సైన్స్ ప్రాజెక్ట్ పేద రైతుల కోసం చేయడం జరిగింది.పెద్దపెద్ద హార్వెస్టర్లు ఎక్కువ ఖర్చుతో కూడుకున్నటువంటి వాటికి బదులు ఒకటి రెండు ఎకరాల ఉప్పలం కలిగినటువంటి చిన్న పేద వ్యవసాయదారులు వరి చేను నుండి వరిని కలెక్ట్ చేసుకోవడానికి యంత్రాన్ని తయారు చేయడం జరిగింది జిల్లా స్థాయిలో అందరి చేత ప్రశంసలు అందుకోవడమే కాకుండా రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం అనేది చాలా గొప్ప విషయం.ఇట్టి ప్రాజెక్టును విద్యార్థి సాయి అభిలాష్ గైడ్ టీచర్ జి రవికుమార్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు రేపు రాష్ట్రస్థాయిలో కామారెడ్డిలో జరగబోయేటటువంటి సైన్స్ ఫేర్ కు అటెండ్ కాబోతున్నారు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు జీ రవికుమార్ గతంలో కూడా జాతీయస్థాయికి ఎంపికై పలుమార్లు అవార్డులు రివార్డులు తీసుకోవడం జరిగింది.ఈ సంవత్సరం కూడా కొత్త పల్లి పాఠశాల నుంచి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం పట్ల కొత్తపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందము మరియు ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలియజేయడం జరిగింది..ఇట్టి విషయం పట్ల గ్రామస్తులు కూడా అభినందనలతో పాటు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

పరిగిలో 53వ రాష్ట్ర స్థాయి బాల విజ్ఞానిక్ ప్రదర్శన ముగింపు సభలో ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి







**పరిగి, జనవరి 06 (ప్రజాజ్యోతి) :** భవిష్యత్తు మొత్తం విజ్ఞాన శాస్త్రం, సాంకేతికతపై ఆధారపడి ఉందని, విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగాత్మక అవగాహన, స్టేమ్ ఆధారిత సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా పరిధిలో నిర్వహించిన 53వ రాష్ట్ర స్థాయి బాల విజ్ఞానిక్ ప్రదర్శన (ఆర్ఎస్బివిపి) 2025ఉ26 ముగింపు కార్యక్రమం పరిగి మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ సెంటర్ఉ1 పాఠశాలలో మంగళవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టిఆర్ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంవత్సరం బాల విజ్ఞానిక్ ప్రదర్శనకు "స్టేమ్ ఫర్ వికసిత్, ఆత్మనిర్భర్ భారతు అనే ఫోకల్ థీమ్‌ను నిర్ణయించగా, ఆ థీమ్‌కు అనుగుణంగా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా 240 పాఠశాలల నుంచి 450 మంది విద్యార్థులు, మొత్తం 252 సైన్స్ ప్రాజెక్టులతో ఈ ప్రదర్శనలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, సాంకేతికత, స్వావలంబన వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎమ్మెల్యే విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్టాల్స్‌ను పరిశీలించి, ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న ఆలోచనలు, ప్రయోగాత్మక విధానాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల శాస్త్రీయ ఆలోచనా శక్తి, సృజనాత్మకత అభినందనీయమని ప్రశంసిస్తూ ఉత్తమ ప్రదర్శనలు ఏర్పాటు చేసిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాల విజ్ఞానిక్ ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కష్టపడి చదివితే ఆకాశమే హద్దుగా విజయం సాధించవచ్చని, మన ప్రాంత విద్యార్థులు ఇటీవల జరిగిన గ్రూప్ఉ1 పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ఐటిఐ కాలేజీలు, లెర్నింగ్ యూనిట్లు, పారిశ్రామిక వాడలు, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు పరిగిలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జరుగుతుండటం యువతకు గొప్ప అవకాశమని తెలిపారు. అలాగే వికారాబాద్ వరకు నాలుగు లైన్లు, షాద్‌నగర్ వరకు నాలుగు లేన్ల రహదారులు, ట్రిపుల్ ఆర్, రైల్వే లైన్ వంటి అభివృద్ధి పనులు విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "కష్టపడి మాత్రమే కాకుండా ఇష్టపడి చదవాలి. పాఠశాల దశ నుంచే లక్ష్యం పెట్టుకొని ముందుకు సాగాలని, మీ కలలను నిజం చేసుకునే శక్తి మీలోనే ఉంది" అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్, పాఠశాల విద్యా శాఖ అధికారులు, డీఈఓ, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, సైన్స్ గైడ్స్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులను, ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించగా, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడంలో ముందు వరుసలో శ్రీ చైతన్య




కోచ్ రిటైర్డ్ క్రీడా నిపుణులు అనుముల దేవేందర్

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 06 (ప్రజాజ్యోతి) :** శ్రీ చైతన్య స్కూల్ సంస్థల ఫౌండర్ డాక్టర్ బి.ఎస్.రావు జ్ఞాపకార్థం దిల్ సుఖ్ నగర్ జోన్‌లో జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ (2025)ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు, కోచ్, రిటైర్డ్ క్రీడా నిపుణులు అనుముల దేవేందర్ విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అనుముల దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయని, ప్రతిభ గల క్రీడాకారులు నిరంతర సాధన తో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షంచారు.అనంతరం జోనల్ స్పోర్ట్స్ మీట్ లో దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం ఎం. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీరానికి మంచి వ్యాయామాన్ని కలిగించడంతో పాటు మనసుకు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటుగా క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సాయి నగర్ బ్రాంచ్ విద్యార్థులు ఉత్సాహంతో పాలుపంచుకొని తమ అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించారు. అథ్లెటిక్స్,టీం గేమ్స్, సహా పలు క్రీడా పోటీలు నిర్వహించగా ప్రేక్షకులు, ఉపాధ్యాయులు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అభినందనలు వెల్లువెత్తాయి. ఇందులో భాగంగా సాయి నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య విద్యార్థులు సీనియర్ విభాగంలో ఖోఖో ఆటల పోటీల్లో 2 ప్రైజ్, జూనియర్ విభాగంలో రన్నింగ్ రేసులో ఫస్ట్ ప్రైజ్ సాధించారు. ప్రైమరీ లెవెల్ లో విద్యార్థులు కూడా రన్నింగ్ రేసులో ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ లు సాధించారు.అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథి అనుముల దేవేందర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో నూతన ఉత్తేజం వస్తుందన్నారు.అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను సాయి నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ ఏ.అంజనీదేవి అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యను బోధించిన విద్యా సంస్థకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ జోన్ రీజినల్ ఇంచార్జ్ ఎన్ రవీందర్ రెడ్డి, రవితేజ, దిల్సుఖ్నగర్ జోన్ ప్రిన్సిపాల్, అకాడమిక్ డీన్స్, ఓరియంటేషన్ ఇన్చార్జులు, కోఆర్డినేటర్లు, వైస్ ప్రిన్సిపాల్, ఏవోస్, జోనల్ పీఈటీలు, పీఈటీలు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు హయత్ నగర్‌లో ది విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ 59వ నూతన శాఖ ప్రారంభం



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 06 (ప్రజాజ్యోతి) :** ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ 59వ నూతన శాఖ హయత్ నగర్ లో రేపు ఉదయం 10 గంటలకు పూర్వ చైర్మెన్ శ్రీ మనం ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే ప్రారంభిస్తారని ప్రస్తుత చైర్మెన్ శ్రీ జె వి సత్యనారాయణ మూర్తి పత్రిక విలేకరుల సమావేశం లో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార రంగంలో ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ దక్షణ దేశంలోనే నెంబర్ 2 స్థానంలో ఉందని,తమ సంస్థ ను110 సవత్సరాల క్రితం స్థాపించమని 8500 కోట్ల టర్నోవర్ కలిగి ఉందని 1.20.000 షేర్ ఓల్డర్స్ తో దిగ్విజయం నడుపుతున్నామని తెలిపారు. మా బ్యాంక్ కేవలం డిపాజిట్ల మీదనే కాకుండా పేద మధ్య తరగతి వారికీ అందుబాటులో ఉండి వారికీ లోన్ ఇవ్వడం మీద ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు.గోల్డ్ లోన్‌లు, యమ్ ఎస్ ఈ లోన్‌లు, లాకర్ సదుపాయాలు కలవని తెలిపారు. వినియోగదారులకు 24 గంటలు సేవలు అందించడమే మా బ్యాంక్ ప్రధాన ఉదేశ్యం అని తెలిపారు.రాబోయే రోజులలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మరిన్ని శాఖలు ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో డైరెక్టర్లు జొన్నలగడ్డ ప్రసాద్,చిన్న కోటేశ్వర్ రావు,పెద్ది ప్రసాద్,అవని ప్రసాద్,వెంకట దుర్గ, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ పేరు తొలగించడం నిలిపివేయాలి

- తెరపైకి వీ బి రామ్ జీ పేరు - మహాత్మా గాంధీని అవమానిస్తారా



**తాండూరు జనవరి 6 ప్రజా జ్యోతి :** నాటి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి ఉన్న పేరును మార్చడం కోసం ప్రస్తుత కేంద్రంలోని బిజెపి సర్కారు చేస్తున్న కుట్రలు జాతిపితను అవమానించడమేనని సిఐటియు,రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విమర్శించారు. మంగళవారం రోజు తాండూర్ మండల పరిషత్ ప్రాంగణంలో కేంద్రంలోని బిజెపి సర్కార్ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ ఏర్పాటుచేసిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల19న అన్ని జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, రైతులతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి, 2025 పేరుతో 197 బిల్లును తెచ్చారని గుర్తు చేశారు. ఈ బిల్లు అమలులోకి వస్తే ఉపాధి హామీ చట్టం తల లేని మొండంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి చంద్రప్ప, శ్రీనివాస్, లాలప్ప, లక్ష్మప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం



**తాండూరు జనవరి 6 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం అంతారం గ్రామనికి చెందిన కేసి మహేష్ అనే యువకుడు రైలు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న శ్రీ బాలాజీ నర్సింగ్ హెూమ్ నిర్వాకుడు బివిజి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుడి అంతక్రియల కోసం తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారని స్థానికులు చెప్పారు. అలాగే మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ మృతుడి అంత్యక్రియల కోసం రూ 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చేశారు. కుటుంబ సభ్యులతో పాటు జంగని వెంకటయ్య, అంబ్రేష్, కేసీ శ్రీనివాస్,అంజంతా,ఎల్ రాజేందర్ రెడ్డి, అంజనేయులు,సి హెచ్ లక్ష్మప్ప, పెద్ద కుర్వ భీమప్ప,గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిధులతో ఖాన్ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**పరిగి, జనవరి 06 (ప్రజా జ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఖాన్ కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి (టిఆర్ ఆర్) నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి సయ్యద్ సర్వర్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి సయ్యద్ సర్వర్ మాట్లాడుతూ, పరిగి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఖాన్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు. అలాగే ఎమ్మెల్యే టిఆర్ఆర్ సహకారంతో 13వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని ఇంచార్జి సర్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా సోమారపు రవి ఏకగ్రీవ ఎన్నిక



**మోమిన్ పేట్ జనవరి 6 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట్ గ్రామానికి చెందిన సోమారపు రవి ఆర్.టి.ఐ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఆర్.టి.ఐ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ప్రకటించారు ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి ప్రజలందరికీ ఖచ్చితమైన సమాచారాన్ని అందించి అందరికీ న్యాయం జరిగేలా చేస్తానని ఆయన తెలిపారు అలాగే రాష్ట్ర నాయకత్వానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

# రైస్ మిల్లుల వల్లే రైతులకు నష్టం



**ధారూర్ జనవరి 06(ప్రజా జ్యోతి) :** ఐపి సిబ్బంది వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగడంలేదని రైస్ మిల్లుల రైతులకు నష్టం జరుగుతుందని ప్రజా జ్యోతి వాస్తవాలను వెలుగులోకి తెచ్చింది.మంగళవారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికలో ఈ సిసి యాదయ్య మాకొద్దు అనే శీర్షిక ప్రచురించడంతో సంబంధిత అధికారులు స్పందించి ఐపి సిబ్బంది ఎవరు కూడా రైతులకు ఇబ్బంది పెట్టే పనులు చేయడం లేదని ఇట్టి విషయంలో పూర్తి వివరాలను సేకరించగా ఐపి సిబ్బంది మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 12.069 బస్తాల



వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ద్వారా తీసుకోవడం జరిగిందని తెలిసింది. మొత్తం రైతులు 135.మంది ఉండగా 110. మంది రైతుల వివరాలు ఓపి ఎంఎంఎస్ చేయడం జరిగిందని 52 మంది రైతుల బిల్లులు కూడా వచ్చాయని తెలిసింది.నాగసముందర్ వడ్ల కొనుగోలు కేంద్రం ఇన్చార్జిగా ఐపి సీసీ యాదయ్య ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఆయనను వివరణ అడగగా ఐపి సిబ్బంది వలన రైతులకు ఎలాంటి నష్టం జరగడం లేదని రైతుల అభిప్రాయం మేరకే వడ్లను తూకం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ విషయంలో రైస్ మిల్లర్ లను వివరణ అడగగా వాస్తవమే ఐపి సిబ్బంది వాళ్లు తూకం చేసి పంపిస్తున్న వారి ధాన్యాన్ని ఒక్క బస్తాకు 43 కిలోలు తీసుకుంటున్నామని తెలిపారు.గతంలో నెలలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కొమరయ్య. డీఎస్ఓ అధికారి రషీద్. ఏపీఎం మంజులవాణి పలుమార్లు తనిఖీలు చేసినట్లు తెలిసింది.వడ్ల కొనుగోలు కేంద్రం నుండి తూకం చేసి పంపించిన వరి ధాన్యాన్ని మధ్యలో ఐపి సిబ్బంది కానీ ఎవరు కూడా రైతులకు నష్టం వాటిల్లకుండా పనిచేస్తు న్నట్లు తెలుస్తుంది. కేవలం రైస్ మిల్లుల వల్లనే రైతులకు నష్టం జరుగుతుందని తెలుస్తుంది.

## దొంగలమర్రి స్టేజి వద్ద బస్సులు ఆపాలి

కొడిమ్యాల,జనవరి 06,(ప్రజాజ్యోతి):
కొడిమ్యాల మండలంలోని దొంగలమర్రి స్టేజి వద్ద ఆర్టీసీ బస్సులు ఆగకుండా వెళ్లిపోతుండటంతో జేఎన్టీయూ విద్యార్థులు,ప్రయాణికులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థి సంఘం నాయకుడు,న్యాయవాది ఎండీ అక్బర్ అన్నారు.స్టాప్ ఉన్నప్పటికి కొందరు డ్రైవర్లు బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు ప్రమాదకరంగా రోడ్డుపై నిలబడి ఎదురు చూడాల్సి వస్తోందని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దొంగలమర్రి స్టేజి వద్ద తప్పనిసరిగా బస్సులు ఆగేలా ఆర్టీసీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థులు,ప్రయాణికులు డిమాండ్ చేశారు.



## గర్భకోశ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- శిభిరాన్ని ప్రారంభించిన గంభీర్పూర్ సర్పంచ్ మనోహర్

కథలాపూర్, జనవరి 6(ప్రజాజ్యోతి):
పశువులకు సోకే గర్భకోశ వ్యాది నివారణకు పాడి రైతులు అప్రమత్తంగా ఉండి, పశు వైద్యాధికారులను సంప్రదించాలని గంభీర్పూర్ సర్పంచ్ గుంటుక మనోహర్ కోరారు. కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు సోకే గర్భకోశ చికిత్స నివారణ శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మనోహర్ మాట్లాడుతూ...



పశు సంతతిని అభివృద్ధి పర్చుకోవడానికి గర్భకోశ వ్యాధి నివారణ చర్యలు చేపించాలని కోరారు. పశువైద్యాధికారి డాక్టర్ అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామంలో సుమారు 45 పశువులకు వ్యాధిని గుర్తించి చికిత్సను అందించడం అందించామన్నారు. శీతాకాలంలో పశువులు ఎదకు వస్తాయని,ఎదకురాని పశువులను గర్భకోశ చికిత్స చేసుకొని తగిన మందులు వాడుకొని చూలు కట్టించుకోవాలని సూచించారు. ఆడ దూడల కొరకై సెక్స్ సార్టెడ్ సెమన్ సదుపాయాన్ని రైతులు వినియోగించుకొని ఆడ దూడలను పుట్టించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ నరేష్, అసిస్టెంట్ అక్తర్, సూపర్వైజర్ నర్సయ్య, గ్రామస్థులు దశరథం, కిషన్, దేవయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచుల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక

కథలాపూర్, జనవరి 6(ప్రజాజ్యోతి):
కథలాపూర్ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పోతారం ఉప సర్పంచ్ అన్నారపు నర్సయ్యను సర్వసభ్య సమ్మతితో ఎన్నుకున్నారు. ఈమేరకు మంగళవారం ఏర్పాటుచేసుకున్న సమావేశంలో మండలంలోని పలువురు ఉపసర్పంచులు పాల్గొని ఏకగ్రీవ తీర్మానం చేశారు. మండల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఇప్పపెల్లి ఉపసర్పంచ్ చెన్నవేని సుజాత రంజిత్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. రెండున్నర ఏళ్ల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించడంతో పాలక బాధ్యతలు పెరిగాయని ఉపసర్పంచ్లు ఎదుర్కొనే సమస్యలపై పార్టీలకతీతంగా పోరాటం చేసి కలిసికట్టుగా పరిష్కరించుకుందామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలుగ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు. నూతన ఫోరంకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా శ్రీగోదా రంగనాధుల కళ్యాణ మహోత్సవం

కరీంనగర్ టౌన్, జనవరి 6( ప్రజాజ్యోతి)
స్థానిక క్రిస్టియన్ కాలనీలోఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్వగృహంలో శ్రీ గోదారంగానాధుల కళ్యాణ



మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ధనుర్మాసం చాలా విశిష్టమైనదని,వివిధ రకాల పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ప్రత్యేకంగా శ్రీమహావిష్ణువును ఆరాధిస్తారని తెలిపారు. భగవంతుని పూజా కార్యక్రమాలను చేయడం శుభఫలితాలు ఇవ్వడమే కాకుండా ఇంటికి భోగభాగ్యాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భగవంతుణ్ణి ఆరాధించాలని ధర్మాన్ని అనుసరిస్తూ అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ధనుర్మాసం సందర్భంగా కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో గల శ్రీ కోదండ రామాలయం వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నుండి నిర్వహింపబడుతున్న ఇంటింటా శ్రీ గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవంలో భాగంగా కళ్యాణ కతువును నిర్వహించడం పూర్వజన్మ సుకృతమని అభిప్రాయ పడ్డారు. మహోత్సవంలో భాగంగా గృహాన్ని వివిధ రకాల పుష్పాలతో మాలలతో చక్కగా అలంకరించి కళ్యాణ ఘట్టానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కే.గౌతమ్ రావు వికాస తరంగిణి కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు, తుమ్మల రమేష్ రెడ్డి – కోదండ రామాలయం గౌరవ అధ్యక్షులు – వికాస తరంగిణి సభ్యులు – మాజీ కార్పొరేటర్, గోనె రాజి రెడ్డి – కోదండ రామాలయం కార్యదర్శి, ముస్కు రాజి రెడ్డి, ఉమా రాణి , సిహెచ్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం

ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి,ఉపాధ్యాయ బృందానికి అభినందనలు,
గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం,
సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,

ఎండపల్లి, జనవరి 6 ( ప్రజా జ్యోతి), ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి, గ్రామపంచాయతీ పక్షాన పూర్తి సహకారం అందిస్తామని గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ తెలిపారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని ప్రాథమిక పాఠశాల గుల్లకోట ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచిగా ఎన్నికైన గొల్లపల్లి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయికి మించి ప్రాథమిక పాఠశాల గుల్లకోట విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఉపాధ్యాయ బృందాన్ని
ఈ సందర్భంగా అభినందిస్తూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి గుల్లకోట గ్రామపంచాయతీ పక్షాన పూర్తి సహకారం అందిస్తామని అదనపు తరగతిగది మూత్రశాలలు కాంపౌండ్ వాల్ పాఠశాల రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని,తెలుపుతూ, క్రమశిక్షణ లో, పాఠశాల ఆవరణంలోని వన సంరక్షణ లో పాఠశాల వాతావరణం చాలా అలంకారంగా పరిశుభ్రంగా ఉందని,ప్రాథమిక స్థాయి విద్యార్థులు అయినప్పటికీ విద్యార్థులు చక్కగా సందర్భానుసారంగా ఉపన్యసిస్తున్నారని రంగురంగుల ఏకరూప దుస్తులతో మెరిసిపోతున్నారని విద్యార్థుల పరిశుభ్రత ఎక్కడా చూడలేని విధంగా అందంగా ఉందని కొనియాడారు, ఈ పాఠశాలను ఇంత చక్కగా అభివృద్ధిలోకి తీసుకు రావడం అభినందనీయమని, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డిని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు, అనంతరం ఉపాధ్యాయ బృందం సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం గౌడ్, ఉపసర్పంచ్ అరిగెల జయమ్మ వార్డు సభ్యులు చేనెల్ల వేణు, పాలకుర్తి తిరుపతి, మడ్డి సౌజన్య, గొల్లపెల్లి నాగలక్ష్మి, బిసగోని అంజలి, గౌరీ చంద్రమౌళి, జైనపురం తిరుపతి, ఒరగంటి లావణ్య,లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కన్వీనర్ ఓర్పుల లావణ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎస్ రమాదేవి, వి ప్రశాంత్, ఎన్ నరేష్ కుమార్, కే కృష్ణారెడ్డి,ఎన్ శ్రీలత, ప్రాథమిక తరగతి శిక్షకురాలు శిరీష, తదితరులు పాల్గొన్నారు.



## దేవయ్య కుటుంబానికి అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 6 (ప్రజా జ్యోతి )
.సోమవారం విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో సిరిసిల్ల బైపాస్ ప్రాంతంలోని క్రషర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన హోం గార్డ్ దేవయ్య అంతః క్రియలు మంగళవారం తన స్వగ్రామంలో జరిగాయి.దేవయ్య కు,నలుగురు పిల్లలు ఉన్నారు. దేవయ్య పార్థివ దేహానికి జిల్లా ఎస్పీ,పోలీస్ అధికారులు నివాళులు అర్పించారు. జిల్లా పోలీస్ శాఖలో 26 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న దేవయ్య మరణం తీరనిలోటని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. అన్నారు. దేవయ్య కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని,26 సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన దేవయ్య మరణం తీరని లోటుని జిల్లా ఎస్పీ దేవయ్య పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఎస్పీ వెంట డిఎస్పీ



నాగేంద్రచారి, సి.ఐ లు నాగేశ్వరరావు, రవి, మొగిలి, ఆర్.ఐ కు మధుకర్,యాదగిరి, రమేష్, ఎస్.ఐ ఉపేంద్రచారి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్స విజయవంతం

పెద్దపల్లి ప్రతినిధి , జనవరి 6 (ప్రజాజ్యోతి)
తీవ్రమైన కడుపు నొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ఓ మహిళకు వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 40 ఏళ్ల మహిళ తీవ్ర కడుపు నొప్పితో ఆసుపత్రికి రాగా, స్కానింగ్ పరీక్షల్లో గర్భ సంచి పక్కన ఉన్న అండాశయంలో పెద్ద గడ్డ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.వెంటనే అన్ని రకాల అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, వైద్యులు అత్యవసరంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ శస్త్రచికిత్సను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేయడంతో ప్రస్తుతం పేషెంట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



ఈ సర్జరీలో పాల్గొన్న డాక్టర్ అనసూయ, డాక్టర్ భవానితో పాటు ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల క్లిష్టమైన వైద్య సేవలు, శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో కోరారు.

## టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలి

జిల్లా విద్యా అధికారి జి. శారద

పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 6 (ప్రజాజ్యోతి)
టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.10 జనవరి 2026 నుండి 13 జనవరి 2026 వరకు నిర్వహించనున్న టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల హాల్–టిక్కెట్లను అధికారిక వెబ్సైట్ www.bse.telangana.gov.in లో నుంచి అభ్యర్థులు జనవరి 3 నుండి వారి జిల్లా పేరు, ట్రేడ్ కోడతో ట్రేడ్ పేరు, అభ్యర్థి పేరును ఎంచుకోవడం ద్వారా ,అభ్యర్థి పుట్టిన తేదీ (DD/MM/YYYY) నమోదు చేయడం ద్వారా హాల్ టిక్కెట్లను డౌన్లోడ్ చేసుకోవడానికి వీలు కల్పించమనీ, ఏదైనా స్పష్టత కోసం అభ్యర్థులు పెద్దపల్లి జిల్లా విద్యా అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చు అని విద్యాశాఖాధికారి జి. శారద ఆ ప్రకటనలో తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

సుల్తానాబాద్ జనవరి 6 (ప్రజాజ్యోతి)
సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ళ గ్రామంలో ఈ నెల 28వ తేదీ నుంచి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సుల్తానాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బషీరుద్దీన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, రహదారి సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య బృందాల ఏర్పాటు, పోలీస్ భద్రతతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.
జాతర విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ తమ పరిధిలోని బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని తాసిల్దార్ సూచించారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య దర్శన్ రావు, ఎస్సై చంద్రకుమార్, విద్యుత్ శాఖ ఏఈ సైఫ్ అలీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, ఆర్అండ్బీ ఏఈ గుణశేఖర్ రెడ్డి, వైద్యాధికారి ఉదయ్, పీఆర్ ఏఈ సచిన్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, దేవాదాయ శాఖ అధికారి శంకర్, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ అలీ ముద్దిన్తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

కరీంనగర్ బ్యూరో, జనవరి 6 (ప్రజాజ్యోతి)
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసు అధికారుల సమన్వయంతో పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, రోడ్డు నియమాలు పాటించని యెడల చట్టపరంగా శిక్షలకు గురికావాల్సి వస్తుందని,వాహనాలు నడిపేటప్పుడు మోటారు వాహనాల చట్టంలో నిబంధనలను పాటించని యెడల రోడ్డు ప్రమాదాలకు గుర్రై అంగవైకల్యము మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు రోడ్డు నియమాలు పాటించకుండా వాహనాలు నడిపి వారి యొక్క బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోడ్డు భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీముల్లా ఖాన్, డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్, ఎస్సై గణేష్, కళాశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ప్యానల్ టీం

కథలాపూర్, జనవరి 6(ప్రజాజ్యోతి):
మండలంలోని అంబారిపేటలో జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా ప్యానల్ టీం మంగళవారం సందర్శించింది. ఉదయం ఉపాధ్యాయుల బోధన, లెసన్ ప్లాన్స్ పరిశీలించారు. మధ్యాహ్నం ఫిజిక్స్, బయాలజీ, కెమిస్ట్రీ ల్యాబ్స్, పాటు



లైబ్రరీ, బ్యూటీ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్స్, మధ్యాహ్న భోజన విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో పరిశుభ్రత, విద్యార్థుల క్రమశిక్షణను గమనించి అభినందించారు. జిల్లా ప్యానల్ టీం సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోలుగూరి కిషన్ రావు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

కోరుట్ల, జనవరి 6 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం భాగంగా సడక్ సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎంవీఐ రియాజ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై





విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐ రియాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని తెలిపారు.అలాగే రోడ్డు భద్రత నియమావళిని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు.
అలాగే పాఠశాల కరెస్పాండెంట్ శ్రీ ఎం.ఏ. బారీ మాట్లాడుతూ, ప్రయాణ సమయంలో రోడ్డు నియమాలు పాటించకపోతే అనేక ప్రమాదాలు సంభవించే అవకాశముందని హెచ్చరించారు. నేటి రోజుల్లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవగాహన లోపం మరియు అతివేగమేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని ప్రయాణ సమయంలో కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను నియంత్రించవచ్చని విద్యార్థులకు సూచించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వేములవాడ జనవరి, 5:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణానికి చెందిన మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్ పాషా సోదరుడు సయ్యద్ సాదిక్ పాషా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబసభ్యులనుసోమవారం బిఆర్ఎస్పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుపరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, మారం కుమార్, నాయకులు మ్యాకల రవి, అంజద్ పాషా, వాసాల శ్రీనివాస్, మాడిశెట్టి కృపాల్, పోతు అనిల్, సయ్యద్ ఉమర్, మంతెన సంతోష్, రఫిక్, అసద్, అబ్బు, రిజ్వాన్, షాకీర్ పాష తదితరులు ఉన్నారు.





## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి

నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్

కరీంనగర్ బ్యూరో, జనవరి 6( ప్రజాజ్యోతి)
మౌలిక వసుతుల అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో బాగంగా మంగళవారం రోజు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెంధర్ రెడ్డి తో కలిసి 1, 20 డివిజన్ల పరిదిలో గల ఆరెపల్లి తీగలగుట్టపల్లి ప్రాంతాల మద్య 45 లక్షల సుడా నిధులతో డ్రైనేజీ సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమీ పూజ చేశారు. అనంతరం తీగలగుట్టపల్లి ఆర్టీసీ కాలనీలో దాదాపు 15 లక్షల సాధరణ నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు, పనుల వేగవంతం పై ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరగా మొదలు పెట్టి వేగవంతంగా పూర్తైయ్యేలా అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. పనులు కొనసాగుతున్న సమయంలో పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలని ఆదేశించారు. సీసీ రోడ్డు డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలనిసరైన పద్దతిలో క్యూరింగ్ చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, పలువురు మాజీ కార్పోరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## సెక్యూరిటీ సిబ్బంది
# అందరికీ క్రమశిక్షణ అత్యంత ముఖ్యం

– యస్ అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం




**కొత్తగూడెం సింగరేణి , జనవరి 6 – ప్రజాజ్యోతి:** సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్ అండ్ పిఆర్శ్రీసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులలో భాగముగా మంగళవారం నుంచి నుండి శుక్రవారం వరకు కొత్తగూడెం ఎస్ అండ్ పిఆర్శ్రీసి ట్రెనింగ్ సెంటర్ లో నిర్వహించే 52 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా, ట్రెనింగ్ ఇన్ స్పెక్టర్, డి. నారాయణరెడ్డి హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రెనింగ్ ఇన్స్పెక్టర్ డి. నారాయణరెడ్డి మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని, క్రమశిక్షణతో విధులు నిర్వహించినప్పుడే గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరమని, ఈ శిక్షణ డ్యూటీ జీవితంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో మోటార్ వాహన చట్టాలు, నియమాలు, వాహన రాకపోకల నియంత్రణ, వాహన ప్రమాదాల పరిశీలన మరియు నివేదిక తయారీ, ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టాలు, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్‌మాన్ విధులు, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఒత్తిడి నిర్వహణ, వృత్తి నైపుణ్యాలు వంటి అంశాలపై కూడా శిక్షణ ఇవ్వడం ద్వారా సిబ్బంది మానసికంగా దృఢంగా, వృత్తిపరంగా నైపుణ్యం కలిగినవారిగా తయారవుతారని పేర్కొన్నారు. ఈ శిక్షణ వలన ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు మరియు చెక్‌పోస్టుల వద్ద రద్దీ లేకుండా సాఫీగా విధులు నిర్వహించేందుకు సహకరిస్తుందని తెలిపారు. అలాగే యస్ అండ్ పిసి విభాగం మరింత పటిష్టంగా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడమే కాకుండా, యస్ ఓ పిసి ట్రెనింగ్ సెంటర్ అభివృద్ధికి యాజమాన్యం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెనింగ్ ఇన్ స్పెక్టర్ డి. నారాయణరెడ్డితో పాటు జమేదార్ భాస్కర్ రెడ్డి, ట్రెనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో టీఎస్ యుటిఎఫ్
# ఆధ్వర్యంలో క్యాలెండర్, స్టిక్కర్ల ఘన ఆవిష్కరణ



**భద్రాచలం,జనవరి 6,ప్రజాజ్యోతి :** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపుమేరకు భద్రాచలం పట్టణంలో టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో క్యాలెండర్లు మరియు స్టిక్కర్లను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, భద్రాచలం మండల కమిటీ అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ, పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను జిల్లా, రాష్ట్ర కమిటీల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి పీఆర్సీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు సీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టంచేశారు

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం



**చంద్రుగొండ జనవరి 6 ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ప్రజాబాట జఠిల ఆదేశాలు మేరకు, విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట కార్యక్రమం ఈరోజున దామరచర్ల గ్రామం నందు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా చంద్రుగొండ ఇన్చార్జిబాల్ ఏ.ఈ. రామ్ నితిన్ రెడ్డి నేతృత్వంలోగ్రామంలో ఎటువంటి విద్యుత్ సమస్యలు ఏమున్నా ఉన్నచో అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటిని సాధ్యమైనంత త్వరలో శాఖ పరమైన చర్యలతో త్వరగా పరిష్కరించబడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో దామరచర్ల గ్రామ ప్రజలకు భద్రతా సూత్రాలు వివరించడం జరిగినది. ఇటువంటి కార్యక్రమం మంగళవారం గురువారం శనివారం వారానికి మూడు రోజులు నిర్వహించబడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ-సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు జీవన్ కుమార్ – లైన్ మెన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న వారికి సాయం

– తాత్కాలిక ఇల్లు నిర్మాణానికి సహకారం – ఔదార్యం చాటుకున్న వార్డు సభ్యుడు రంజిత్






**ఇల్లందు, జనవరి 6, ప్రజాజ్యోతి:** మండలంలోని బాలాజీ నగర్ పంచాయతీలో ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న వారికి నేనున్నానని బాలాజీ నగర్ 2వ వార్డు సభ్యుడు వల్లాల రంజిత్ ముందుకు రావడం జరిగింది. ఈ క్రమంలో మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు ఆ కుటుంబానికి వల్లాల రంజిత్ తన స్వంత ఖర్చులతో పోల్స్ వేయించి షెడ్డు నిర్మించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు వచ్చేంతవరకు ఆ కుటుంబానికి ఒక షెల్టర్ ఏర్పాటు చేయడం జరిగిందని వల్లాల రంజిత్ తెలిపారు. వారి పరిస్థితి బాగోలేదని ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లడంతో సహృదయంతో త్వరలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపినట్లు వల్లాల రంజిత్ అన్నారు. ఆ కుటుంబ నివాసం కోసం షెడ్డు ఏర్పాటు చేసిన వార్డు సభ్యుడు వల్లాల రంజిత్, అందుకు సహకరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

# అహ్మద్ సార్ సేవలకు సలాం

– శభాష్ అనిపించుకుంటున్న నేతాజీ యువజన సంఘం సేవా కార్యక్రమాలు – వనమా కాలనీ అభివృద్ధిలో తనదైన మార్క్ చాటుకున్న అహ్మద్





**పాల్వంచ(టౌన్),జనవరి 06(ప్రజా జ్యోతి):** సేవే లక్ష్యం.. సేవే మార్గం అనే సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి ఆయన. అందుకే తన ఆలోచనలకు కార్యరూపం దాల్చారు. మనసుంటే మార్గం ఉంటుంది, ఆలోచన ఉంటే ఆచరణ ఉంటుందని నిరూపించారు. 32 ఏళ్ల క్రితం నేతాజీ యువజన సంఘాన్ని స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తన ప్రత్యేకతను చాటుతున్నారు. ముఖ్యంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గుట్ట ప్రాంతమైన వనమా కాలనీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి తనదైన మార్క్ చూపించారు. అందుకే ప్రేమగా ఆ ప్రాంత ప్రజలు 'అహ్మద్ సార్' అంటూ పిలుస్తారు. ఎస్.కె. అహ్మద్ 32 ఏళ్ల సేవా ప్రస్థానంపై ప్రత్యేక కథనం. సమాజానికి సేవలు అందించాలనే లక్ష్యంతో పాల్వంచ పట్టణానికి చెందిన ఎస్.కె. అహ్మద్ 1993లో నేతాజీ యువజన సంఘాన్ని స్థాపించారు. అదే సంవత్సరం వనమా కాలనీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా పేరు పొందారు. విద్యుత్ దీపాలు, చెట్లు, చేమలు, ఎత్తుపల్లాల రోడ్లు, కనీస నివాసయోగ్యం కానటువంటి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడంలో ఎస్.కె. అహ్మద్ కృషి మరువలేనిదని స్థానికులు చెబుతున్నారు. ఎన్నికలు, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా స్థానికుల సహకారంతో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో తమకు కావలసిన మౌలిక సదుపాయాల కోసం 1993 నుంచి 2000 సంవత్సరం వరకు నిర్విరామంగా రాజీలేని పోరాటాన్ని నిర్వహించారని ఆ ప్రాంతవాసులు ఆయన సేవలను కొనియాడుతున్నారు. ముఖ్యంగా కరెంటు, తాగునీరు, రోడ్డు వంటి సౌకర్యాలు లేని వనమా కాలనీ ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయాల ముట్టడి, ఆందోళనలు, ధర్నాలు చేపట్టి తమ డిమాండ్లను సాధించుకున్నారు. అప్పటి మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు చొరవతో అంధకారంలో ఉన్న వనమా కాలనీ ప్రజల కరెంటు కష్టాలు తీర్చడంలో బుడగం వెంకట నరసయ్య, రౌతు చిమ్మినాయుడు, కొప్పుల సంగయ్య, నల్లపు భాగ్యమ్మ తోపాటు అనేక మంది స్థానికుల సహకారంతో అహ్మద్ విశేష కృషి చేశారని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. గుట్ట ప్రాంతం కావడంతో ఇంటి నంబర్ల జారీ జాప్యం చేయడంతో, ఒకానొక సమయంలో మున్సిపల్ అధికారులపై స్థానికులతో కలిసి రాజీలేని పోరాటం చేసి ఇంటి నంబర్లు సాధించారు. అనంతరం అప్పటి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చొరవతో తాగునీటి ఎద్దడి తీర్చేందుకు మంచినీటి పైప్‌లైన్లు వేయడంలో ఆయన కృషి ఎనలేనిది. అంతేకాక తమ ప్రాంతంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల మంజూరు కోసం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆందోళనలు నిర్వహించి ఎంతోమంది పేదలకు రేషన్ కార్డులు సాధించడంలో ముఖ్య భూమిక పోషించారు. వనమా కాలనీ సమస్యల పరిష్కారం దిశగా నాటి మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉన్నతాధికారులను కలిసి అనేకమార్లు వినతిపత్రాలు అందజేశారు. కాలనీ సమస్యల పరిష్కారానికి నాటి ప్రజాప్రతినిధులకు నిరంతరం వినతిపత్రాలు అందజేస్తూ సమస్యలను పరిష్కరించుకున్నారు. అలాగే 2014లో ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు తొలిసారిగా గెలిచిన తర్వాత సమ్మక్క ప్రాంతం నుంచి వనమా కాలనీ బైపాస్ రోడ్డు వరకు సీసీ రోడ్డు మార్గం మంజూరు చేయించడంలో ఎస్.కె. అహ్మద్ కృషి మరువలేనిది. దీంతో పాటు కులమతాలకు అతీతంగా వనమా కాలనీలో శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి, ప్రతి ఏటా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ గంగాజమునతహజీబ్‌కు ప్రతీకగా నిలిచారు. ప్రతి ఏడాది తమ ఇంటి వద్ద గాంధీ షరీఫ్ సందర్భంగా హిందూ ముస్లిం సోదరుల మధ్య సోదర భావం పెంపొందిస్తూ అలయ్‌బలయ్ కార్యక్రమం ద్వారా మతసామరస్యాన్ని చాటుతున్నారు. ఇలా వనమా కాలనీ అభివృద్ధితోపాటు రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ, నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరివాడిగా పేరు పొందిన అహ్మద్ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.

# భూ ఆక్రమణలతో ఆం బేజార్

- మున్సిపల్ స్థలాలలో అక్రమ నిర్మాణాలా?
- ఆమ్ బజారులో షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్స్ యాజమానుల యదేచ్ఛగా ఆక్రమణలు?
- రహదారులు ఇరుకు.. పైగా ఆక్రమణలు!
- డ్రైనేజీలపైనే వ్యాపారాల కొనసాగింపు?
- ఫిర్యాదులు అందినప్పటికీ అధికారులు మౌనమా?
- మున్సిపాలిటీ పలు వార్డులలో ఇదే తంతు!
- నోటీసులు ఇచ్చి కూల్చివేస్తాం: కమిషనర్




**ఇల్లెందు, జనవరి 6, ప్రజాజ్యోతి:** ప్రభుత్వానికి చెందిన స్థలాన్ని ఆక్రమణకు గురి చేస్తుంటే ఆగమేఘాల మీద చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కాలయాపన చేస్తూ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత కొన్ని నెలల క్రితం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఆమ్ బజార్ లో నూతనంగా నిర్మాణాలు, అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఇతర ప్రాంతాలలో సైతం స్థలాలను ఆక్రమించి యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపల్ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకెళ్తే శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొనడం గమనార్హం. ఎలాంటి అక్రమ నిర్మాణాల విషయంలో సంబంధిత అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోకపోవడం వల్ల వ్యాపారాలతోపాటు, ఇంటి నిర్మాణాలు చేపట్టే యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇలా మున్సిపల్ స్థలాలను తల ఇంత ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపడితే మున్ముందు వాహనాల మాట దేవుడెరుగు.. ప్రజలు నడిచేందుకు కూడా స్థలం కనిపించదనేది వాస్తవం. ఇల్లందులో ప్రధాన వ్యాపార ప్రాంతమైన ఆమ్ బజార్ లో మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని కండ్లకు కనిపిస్తుంది. 120 ఏళ్లకు పైగా చరిత్ర గల ఇల్లెందు ఆంబజార్ లో సుమారుగా 75 శాతంపైగా వ్యాపారం ఈ ఏరియాలోనే కొనసాగుతుంది. 100 ఏళ్లయిన అభివృద్ధికి నోచుకోని ఆమ్ బజార్ ప్రాంతం గత ప్రభుత్వ పాలనలో రహదారికి మోక్షం వచ్చిందనుకునే లోపే యథ రాజా.. తథ ప్రజా గా మారిందనే చెప్పొచ్చు. రహదారి విస్తరణతో ఆమ్ బజార్ ప్రాంతం విశాలంగా మారుతుందని భావించిన ప్రజల ఆశలు అడియాశలయ్యాయని ప్రజలు పేర్కొంటున్నారు. నిత్యం వేలాదిమంది ప్రజలు వందలాది వాహనాలతో ఈ ప్రాంతంలో వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విరాజిల్లుతుందనేది వాస్తవం. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఆమ్ బజార్ ప్రాంతం ప్రధాన రహదారితో పాటు విలువైన డ్రైనేజీ స్థలాలను వ్యాపారులు ఇష్టానుసారంగా ఆక్రమించుకుంటున్నారని సమాచారం. అసలే ఇరుకుగా ఉండే రహదారి డ్రైనేజీ స్థలాలపైనే పలువురు ఇష్టానుసారంగా తమకు అనుగుణంగా వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకుంటున్నారని కండ్లకు కనిపిస్తుంది. మరి కొంతమంది ఏకంగా డ్రైనేజీలపైనే దుకాణాలను ఏర్పాటు చేసుకుంటూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో ఆమ్ బజార్ శివాలయం ప్రాంతాలలో బహుళ అంతస్తులను వ్యాపార సముదాయాలను ఫంక్షన్ హాల్స్ నిర్మించడం జరిగింది. ఇల్లందు అభివృద్ధికి వ్యాపార పరంగా దోహదపడుతున్నప్పటికీ వ్యాపారస్తులు ఎవరు ప్రశ్నించారని ఉద్దేశంతో యదేచ్ఛగా రహదారుల పైకి ర్యాంపులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను, వివిధ వార్డులలో సైతం రోడ్లపైకి నిర్మాణాలు, ర్యాంపులు దర్జాగా కట్టడాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇలా ఏర్పాటు చేయడం వల్ల నిత్యం కొద్దిపాటి ప్రధాన రహదారితో కిక్కిరిసిపోతున్న ఈ ప్రాంతం ఈ నూతన ర్యాంపులు, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ మరింత ఇబ్బంది అవ్వడంతో పాటుగా ట్రాన్స్ఫార్మర్ వల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిత్యం ఈ ఆక్రమణల పర్వం కళ్లారా చూస్తున్నప్పటికీ తమకేమీ పట్టనట్లుగా ఫిర్యాదులు అందితే చూస్తాం.. చేస్తాం అంటూ దాటవేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలానే కొనసాగితే ఒకరిని చూసి మరొకరు ఆక్రమణల పర్వం కొనసాగిస్తారంటూ పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే తమకు ఫిర్యాదులు అందలేదంటూ మున్సిపాలిటీ స్థలాలు కాపాడాల్సిన అధికారులు పేర్కొంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కబ్జాదారులు మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురవుతున్న క్రమంలో స్పందించి చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు సంబంధిత శాఖ సిబ్బంది చోద్యం చూస్తూ ఉండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నయంటూ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

**నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం:శ్రీకాంత్ మున్సిపల్ కమిషనర్, ఇల్లందు.** ఇల్లందు వ్యాపార సముదాయమైన పలువురు స్థలాలను ఆక్రమించుకున్నట్లు మా దృష్టికి వచ్చింది. వెంటనే టౌన్ ప్లానింగ్ సిబ్బందిని పంపించి హెచ్చరించాం. యజమానులు స్పందించి ఆక్రమణలను తొలగించని పక్షంలో నోటీసులు ఇచ్చి మున్సిపాలిటీ తొలగిస్తుంది. ఆక్రమణల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదు. శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్తులో ఇలాంటివి మరల పునరావృతం కాకుండా చర్యలు చేపడతాం.

## విద్యుత్ వినియోగదారుల సదస్సు
# సద్వినియోగం చేసుకోండి: ఏడిఈ ప్రసాద్ బాబు



**సత్తుపల్లి జనవరి06(ప్రజా జ్యోతి)** విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఏ.డి.ఈ ప్రసాద్ బాబు మంగళవారం తెలియజేశారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో33/11 ,వి సబ్ స్టేషన్ నందు సిజిఆర్ఎఫ్ 1 వైస్ పర్సన్ వేణుగోపాల చారి ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ కార్యాలయం నందు ఈనెల 8వ తారీఖున, గురువారం విద్యుత్ వినియోగదారుల కోర్టు ఏర్పాటు చేయడం న్నామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వినియోగదారులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని చైర్పర్సన్ తెలిపారు. దీనిలో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్పడం, ఓల్టేజి హెచ్చు తగ్గుదల, డిస్ట్రిబ్యూటర్లో సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్ల మార్పులు, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసుల పేరు మార్పు, వాడకానికి అధిక మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు,సర్వీస్ రద్దు, మొదలగు వాటికి సంబంధించిన,విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు. కావున టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్ వి వేణుగోపాల చారి సెల్ నెంబర్ 8712248 131, కే. రమేష్ మెంబర్ టెక్నికల్ 871 2481314,ఎన్ దేవేందర్ నెంబర్ ఫైనాన్స్ 871248 1316 ఎం.రామారావు ఇండిపెండెంట్ నెంబర్ 8712481485 మొదలగు నెంబర్లు సంప్రదించవచ్చని కోరారు. ఈ విద్యుత్ వినియోగదారుల సదస్సు వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరు ఈ వినియోగదారుల సదస్సును వినియోగించుకొని, లబ్ధి పొందాలని ప్రసాద్ బాబు తెలియజేశారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన
### విభాగం అధ్యక్షుడిగా మరికంటి నరేష్ ఏకగ్రీవ ఎన్నిక

**ముదిగొండ జనవరి 6( ప్రజా జ్యోతి)** ముదిగొండ మండలం బాణాపురం గ్రామ పంచాయతీకి చెందిన గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా మరికంటి నరేష్ ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మరికంటి నరేష్ మాట్లాడుతూ. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా కర్తవ్యాన్ని నేను



నిర్వహిస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను అన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి పదవులు లభిస్తాయి అని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో మన గ్రామంలో కూడా పార్టీ కోసం పని చేసే వారికి పదవులు లభిస్తాయి అనడం దీనికి నిదర్శనం అన్నారు. గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు అందరినీ కలుపుకొని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మీ అందరికీ మాట ఇస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా కొందరు యువకులు మాట్లాడుతూ. నరేష్ అన్నకి పదవి రావడం పార్టీ కోసం పని చేసే ఒక మంచి యువనాయకుడు నీ ఎన్నుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అవినీతి తిమింగలం..

మొదటిపేజీ తరువాయి..

డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.రంగంలోకి దిగిన అధికారులు మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలోని ప్రైవేట్ వ్యక్తికి ఇవ్వాలని తెలుపడంతో బాదితుడు ప్రైవేట్ వ్యక్తి చినూరి అజయ్ కు రూ.50వేలు లంచం




ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకున్నందుకు ఇద్దరిపై కేసు నమోదు చేసి ఇద్దరిని నేడు నాంపల్లి కోర్టులో హాజరుపరుచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.అదేవిధంగా హైదరాబాద్ కూకట్ పల్లిలోని తహశీల్దార్ నివాసంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

### భయపడొద్దు.. ఫిర్యాదు చేయండి..

ప్రజలు ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వొద్దని,ఎవరైనా లంచం అడిగితే భయపడకుండా తమకు ఫోన్ చేయాలని 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందిస్తే అవినీతి అధికారుల పని పడతామని ఏసీబీ డిఎస్పీ శేఖర్ గౌడ్ పేర్కొన్నారు .ఏసీబీకి ఫిర్యాదు చేస్తే తర్వాత తమ పనులు కావేమోనని ఎలాంటి భయం వద్దని,సదరు పని పూర్తయ్యే వరకు బాధితులకు ఏసీబీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డిఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు.



## కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యం లేదు

మొదటిపేజీ తరువాయి..


మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి స్వీట్ వార్నింగ్ కూడా ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం నాడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కవిత ఎపిసోడ్‌పై



స్పందించారు. కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారాయన. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీలోకి వస్తారని ఊహించలేదని.. చివరికి వారు వచ్చారు కదా అని ఉదహరించారు మల్‌రెడ్డి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కూడా చిన్నపాటి వార్నింగ్ ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటి నుంచో మంత్రి పదవి ఆశిస్తున్నారు. హైదరాబాద్ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం కలుగుతుందని పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పుపైనా ఆయన స్పందించారు. పేరు మార్పు తనకు ఇష్టం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది కేవలం ఊహాగానమే అని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని.. జిల్లా స్వరూపం మాత్రం మారొద్దని ప్రభుత్వాన్ని మల్‌రెడ్డి కోరారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ భూమ్ పెరిగిందన్నారు. భూముల రేట్లు పెరుగుతున్నాయని భూములు ఎవరూ అమ్మడం లేదన్నారు. ఫార్మాసిటీపై పోరాటం చేసినందుకే గతంలో తనను కేసీఆర్ ఓడగొట్టారని మల్‌రెడ్డి చెప్పారు. నాటి ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఫార్మాసిటీ వచ్చి ఉంటే 50 కిలోమీటర్ల మేర పొల్యూషన్ అయ్యేదన్నారు.

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

మొదటిపేజీ తరువాయి..



ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రాయలసీమ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్.. ఉత్తర తెలంగాణకు జేబీఎస్.. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు ఎల్‌బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు.

# విచ్చలవిడిగా అనుమతులు!?

- ఇప్పటికే ఉన్న మికల్ ఫ్యాక్టరీ తో సమస్యలు
- చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రోగాలు
- ఉన్న సమస్యలే ప్రజలకు తల భారం
- మరో ఫ్యాక్టరీకి అనుమతులు ఎలా..?
- ప్రజాభిప్రాయ సేకరణ తుంగలో..?
- ఈ మికల్ ఫ్యాక్టరీల వెనుక ఆంతర్యం ఏమిటి?
- అధికారులకు అంత మక్కువ ఎందుకు?



**గత కొన్ని రోజుల నుండి బిక్కనూర్ మండల కేంద్రంలో ఉన్న ఎం ఎస్ ఎన్ లైఫ్ సైన్సెస్ మికల్ ఫ్యాక్టరీ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు శాపంగా మారిన వైనం ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ఫ్యాక్టరీ పై నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పట్టించుకోని అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు అటువైపు కూడా కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం ప్రజల సమస్యలు వీరికి పట్టవా ఎందుకింత నిర్లక్ష్యం అధికారుల అండదండలా లేక రాజకీయ నాయకుల కు తొత్తులకు అనిగిమనిగి పని చేస్తున్నారా..? ఈ నిర్లక్ష్య ధోరణి ఎందుకు ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇంత దురుసుగా ప్రవర్తించడానికి గల కారణం ఎందుకో... ప్రజా సమస్యలతో వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫ్యాక్టరీ యజమాన్యం లో ఎలాంటి స్పందన లేదు**

బిక్కనూర్ జనవరి 06 (ప్రజా జ్యోతి): గత కొన్ని రోజుల నుండి బిక్కనూర్ మండల కేంద్రంలో ఉన్న ఎం ఎస్



ఎన్ లైఫ్ సైన్సెస్ మికల్ ఫ్యాక్టరీ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు శాపంగా మారిన వైనం ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ఫ్యాక్టరీ పై నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పట్టించుకోని అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు అటువైపు కూడా కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం ప్రజల సమస్యలు వీరికి పట్టవా ఎందుకింత నిర్లక్ష్యం అధికారుల అండదండలా లేక రాజకీయ నాయకుల కు తొత్తులకు అనిగిమనిగి పని చేస్తున్నారా..? ఈ నిర్లక్ష్య ధోరణి ఎందుకు ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇంత దురుసుగా ప్రవర్తించడానికి గల కారణం ఎందుకో... ప్రజా సమస్యలతో వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫ్యాక్టరీ యజమాన్యం లో ఎలాంటి స్పందన లేదు అంతేకాదు ఇంత బలమైన స్పందనతో ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రవర్తిస్తుంది. అంటే రాజకీయ నాయకుల అండదండలా..? లేక స్థానిక స్థానికేతరుల ప్రజా ప్రతినిధుల మరి ఏం చూసుకొని ఈ విరవిగడం? ప్రాణాలు పోతున్న పట్టించుకోవడం లేదు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం కూడా అంతుచికడం లేదు అంతేకాదు ఎలాంటి ట్రీట్మెంట్ కూడా బాడీ కి సహకరించడం లేదు తదుపరి ఈ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులు సైతం అనేక రోగాల బారిన పడి నరాల వీక్నెస్, నాడీ వ్యవస్థ, బ్రెయిన్ ట్యూమర్, కండరాల నొప్పులు, ఊపిరితిత్తుల వ్యాధులు, కిడ్నీ సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు, ఇలా చెప్పుకుంటూ పోతే నానారకాల వ్యాధులతో సతమతమవుతున్న కార్మికులు అదేవిధంగా మికల్ ఫ్యాక్టరీ నుంచి వెలబడుతున్న పొగ వలన శ్వాస కోస వ్యాధులతో ప్రజల ఆరోగ్యం సహకరించక వృద్ధులు యువకులు, చిన్నపిల్లల్లో సైతం అనారోగ్య లక్షణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అదేవిధంగా ఈ మికల్ ఫ్యాక్టరీ వలన చుట్టుపక్కల ప్రాంతాలు అన్ని గ్రామాలలో సైతం భూగర్భ జలాలు కలుషితం, త్రాగునీరు కూడా కలుస్తామైతే బతకడం ఎలా..? వాతావరణ మార్పులు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ మికల్ ఫ్యాక్టరీ వలన సమస్యలు తలకు మించిన భారంగా మారింది. కావున ఈ మికల్ ఫ్యాక్టరీని గ్రామాలకు దూరంగా నిర్మించుకోవడం మంచిదని గ్రామస్తులు కోరుతున్నారు. తక్షణమే ఈ మికల్ ఫ్యాక్టరీని మూసివేసి ప్రజల ఆరోగ్యాలను రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఇదే తరుణంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలు ఏకతాటిపై బందుకు పిలుపునిచ్చారు. ఈ బందు శాంతియుతంగా ప్రశాంతంగా ఉంటుందని మండల స్థానికేతరులు స్థానికులు తెలిపారు. అదేవిధంగా ఈ యొక్క శాంతియుత బంధు ను ప్రభుత్వం గుర్తించి వెంటనే ఫ్యాక్టరీ పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నూతనంగా మీ నిర్మిస్తున్న మరో మికల్ ఫ్యాక్టరీ కి పర్మిషన్ ఇవ్వకుండా ఫ్యాక్టరీని నెలకొల్పకుండా చుట్టుపక్కల గ్రామాలను కాపాడాల్సిందిగా పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆరోగ్యాలను రక్షంచాలని భిక్కనూర్ మండల శాంతియుత బంధు పిలుపు నేతల డిమాండ్ చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా కొందరు మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీలు నెలకొల్పడం వలన చుట్టుపక్కల ప్రాంతాలు ఆరోగ్య దృశ్య దెబ్బ తింటున్నాయని, వాయు కాలుష్యం, భూగర్భ జర కాలుష్యం, నానా రకార రోగాలతో చుట్టుపక్కల గ్రామాలు బాధపడుతున్నారని ఉద్దేశంతో నేడు బికానూర్ మండలం ప్రశాంతత బందుకు పిలుపునివ్వడం జరిగిందని పిలుపునిచ్చారు. ఈ బంధు ప్రశాంతతలో భాగంగా అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ..!

భిక్కనూరు మండల కేంద్రంలో నిర్మాణం చేయనున్న మికల్ ఫ్యాక్టరీ కొరకు జిల్లా అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఉన్నందున ప్రజలంతా ఒక్కసారి ఆలోచన చేసి తమ వాతావరణం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, తెలుపుతూ గతంలో ఉన్నటువంటి ఎమ్మెస్ ఎన్ కంపెనీ ద్వారా దాని చుట్టూ ఉన్న గ్రామాలు,భిక్కనూరు ,బస్వాపూర్ ,పెద్ద మల్లారెడ్డి, మల్లుపల్లి ,కంచర్ల ,కాచాపూర్,ఇసన్నపల్లి ,భాగిర్థిపల్లి ,సిద్దరామేశ్వరనగర్ ,గుర్జకుంట,ర్యాగట్లపల్లి ,లక్ష్మదేవునిపల్లి ,అంతంపల్లి రామేశ్వర్ పల్లి,తిప్పాపూర్ గ్రామాల ప్రజలు నీటి కాలుష్యం, వాయుకాలుష్యం అయి అనేక



ఇబ్బందులకు గురవుతున్న సందర్భంగా గతంలో నిర్మించిన ఎంఎస్ఎన్ కంపెనీ, ఇప్పుడు ప్రభుత్వం అనుమతులు ఇస్తున్న నూతన మికల్ ఫ్యాక్టరీ ని ప్రజల అభిప్రాయం మేరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తక్షణమే ఆ యొక్క సమస్య ఆత్మకమైన ఫ్యాక్టరీలను లాకౌట్ చేయాలని అన్నారు. గతంలో సుమారు 125 రోజులు నిరాహారదీక్ష చేసిన ఏలాంటి చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదని బాదపడుచున్న సమయంలో మరొక మికల్ ఫ్యాక్టరీ నిర్మించాలని అనడం వల్ల ప్రజలంతా గ్రామాలలో ఇళ్లల్లో కాకుండా ప్రశాంతంగా కేంద్ర ప్రభుత్వం నిర్మించినటువంటి వైకుంతధామాలు శరణ్య అనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాలు ఉన్నాయి.? కావున నేడు అందరం జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోవాలని స్థానికులు స్థానికేతరులు పిలుపునిచ్చారు.నేడు జరుగబోయే జీవన్మరణ సమస్యను ఎదుర్కోవడానికి గ్రామ ప్రజానీకం స్వచ్ఛందంగా ఎదుర్కోకోవాలని ఈ అవకాశం తరువాత రాదు. కావున తప్పకుండా అందరం బందును విజవంతం చేసి ప్రభుత్వానికి తెలిసే విధంగా చర్యలు చేపట్టాలని పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో నాగర్తి చంద్రారెడ్డి మాజీ డి.సి.సి.బి.డైరెక్టర్ , ర్యాగట్లపల్లి సర్పంచ్ నీలంరెడ్డి ,ఇసన్నపల్లి మాజీ సర్పంచ్ గుడిసె రాములు ,రాష్ట్ర బి ఎం ఎస్ కార్యదర్శి సందుగారి రవిందర్ రెడ్డి, సిపిఎం కార్యదర్శి కొత్త నర్సింలు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి , రాకేష్ రెడ్డి ,బాలయ్య, రాయగారి శ్రీనివాస్, లక్ష్మనారాయణ, తదితరులు శాంతియుత బందుకు పిలుపునిచ్చారు. ఈ యొక్క బంధు ప్రజల సమక్షంలో ప్రజల కొరకు ప్రజలు నిర్ణయించిన దృఢమైన సంకల్పం ఈ యొక్క ప్రజల నిర్ణయాన్ని ప్రభుత్వం గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకొని ప్రజలకు అనుకూలంగా స్పందించాలని బందుకు పిలుపునిచ్చిన నాయకులు తెలిపారు.

# నేలమ్మకు పునరుజ్జీవం.. పంట వ్యర్థాలతో బయోచార్

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 6, ప్రజా జ్యోతి: చుంచుపల్లి మండలం గరిమెళ్ళపాడు నర్సరీ ఆవరణలో ఆధునిక, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై, ముఖ్యంగా బయోచార్ వినియోగంపై



మంగళవారం ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ బయోచార్ నిపుణులు పరశురం కైలాస్ అఖరే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే పత్తి కట్టెలు, మొక్కజొన్న చొప్ప వంటి పంట వ్యర్థాలను ఉపయోగించి తక్కువ ఖర్చుతో బయోచార్ తయారు చేసే విధానాన్ని ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఇనుముతో తయారుచేసిన పరికరంలో పంట అవశేషాలను నియంత్రిత ఉష్ణోగ్రత వద్ద కాల్చి నాణ్యమైన బయోచార్ ఉత్పత్తి చేసే విధానాన్ని నిపుణులు వివరించారు. అనంతరం తయారైన బయోచార్‌ను గోమూత్రం, ఆవు పేడ మిశ్రమంలో 15 రోజుల పాటు ఉంచి సక్రియం (యాక్టివేషన్) చేసి ఎరువుగా వినియోగించే విధానాన్ని వివరించారు. ఈ విధానం వల్ల నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి, భూమి సారవంతత మెరుగుపడటంతో పాటు తేమ నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో పత్తి, మొక్కజొన్న వంటి ప్రధాన పంటలు సాగు అవుతున్నాయని తెలిపారు. పంట కోత అనంతరం రైతులు పత్తి కట్టెలు, మొక్కజొన్న చొప్పను పొలాల్లోనే కాల్చడం వల్ల నేలలోని విలువైన సూక్ష్మజీవులు పూర్తిగా నాశనం అవుతున్నాయని, దీంతో పాటు సేంద్రియ పదార్థం దగ్ధమై భూమి సారవంతత గణనీయంగా తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ వాతావరణ కాలుష్యానికి కారణమవుతూ మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తోందన్నారు. ఇకపై ఏ రైతు పత్తి కట్టెను పొలాల్లో కాల్చకుండా బయోచార్ తయారీకి ఉపయోగించాలన్నారు. బయోచార్‌లో ఉన్న సూక్ష్మ రంధ్రాల కారణంగా పంటలకు నీరు పెట్టిన సమయంలో యూరియా తదితర పోషక ఎరువులు వృథ కాకుండా అందులోనే నిల్వ ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ పోషకాలు నెమ్మదిగా పంటలకు అందడంతో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. బయోచార్‌ను నేల తల్లికి అర్పించినట్లయితే, నేల తల్లి మనకు మెరుగైన ఫలితాలను అందిస్తుందని కలెక్టర్ వ్యాఖ్యానించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే ఈ విధానాన్ని రైతులు విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా బయోచార్ వినియోగం వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా డ్రైనేజీలు, పౌల్ట్రీ షెడ్లు, పశువుల శాలలు, చెత్త నిల్వ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో కూడా విస్తృతంగా ఉపయోగించవచ్చని తెలిపారు. దీని వల్ల దుర్వాసనలు తగ్గి గాలి పరిశుభ్రమవడంతో పాటు జీవన వాతావరణం మెరుగుపడుతుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యానికి కూడా బయోచార్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా బయోచార్‌ను పెద్ద ఎత్తున తయారు చేసి వినియోగించేందుకు రైతులు, స్వయం సహాయక సంఘాలు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు, పంచాయతీ సమన్వయంతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన శిక్షణ, సాంకేతిక సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ విధంగా బయోచార్ వినియోగాన్ని ప్రోత్సహిస్తే రైతుల ఆదాయం పెరగడంతో పాటు జిల్లాలో సుస్థిరమైన, పర్యావరణహిత వ్యవసాయ విధానాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గ్రామ సర్పంచ్ వాడే రాములు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు వేముల కామేశ్వరరావు, శ్రీదేవి, ఎన్సిసి ఇంచార్జ్ ధర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రమేష్,రాంబాబు, బూర్గంపాడు, టేకులపల్లి, చంద్రుగొండ, పాల్వంచ, దుమ్ముగూడెం, జూలూరుపాడు, గుండాల మండలాల ఎంపీడీవోలు అధ్యాపకులు రాజ్ కుమార్ సూపర్డెంట్ విజయ్ ప్రసాద్, వార్డు మెంబర్లు,విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967